జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | ఆదివారం 27 జులై 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528





## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా

- సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరా
- ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించా
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు



## హిరాకుడ్ జలాశయానికి వరదపోటు

- ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగులు
- జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు
- సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల



## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం

- 20 వాహనాలు ఢీ
- ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయాలు
- ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు
- 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

# బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం



- 5 రోజులు.. 29 కార్యక్రమాలు
- సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన
- తొలిరోజు తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
- ముఖ్యమంత్రి వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు
- ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా
- ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి..

**అమరావతి**

రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్యటించనున్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు ప్రయాణమవుతున్న సీఎం... జులై 27 ఉదయం 6:25కి సింగపూర్ చాంఘీ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో ఆ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అలాగే వివిధ ప్రాంతాలను సందర్శించనున్నారు. ముఖ్యమంత్రి - మిగతా3లో



ఏపీ మద్యం కేసు..

# నిందితుల నివాసాల్లో సిట్ సోదాలు

- ఏపీ మద్యం కుంభకోణం.. రాజ్ కసిరెడ్డి సంస్థల్లో సిట్ సోదాలు
- ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో ఆ కంపెనీలో సోదాలు
- రాజ్ కసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ సోదాలు
- ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టా రెంట్‌లో కూడా సోదాలు
- ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు

- ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చింది
- పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు చేస్తున్నాయి
- ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారు
- వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుంది
- గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నాం
- మావోయిస్టులు పునరాలోచన చేయాలి

**విజయవాడ**

ఇద్దరు మావోయిస్టు అగ్ర దంపతులు శనివారం సరెండర్ అయ్యారు. మావోయిస్ట్ పార్టీలో సుమారు 34 సంవత్సరాలకు పైగా పనిచేసిన సీనియర్ మావోయిస్టులు జోరిగె నాగరాజు అలియాస్ కమలేశ్, ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి అలియాస్ అరుణ ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయారు. - మిగతా3లో






# సైనికులకు న్యాయ సేవ

- 'దేశానికి రక్షణ కల్పించండి..
- మీ సమస్యలతో మేం పోరాడుతాం'
- నల్సా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్
- 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' ప్రారంభం

# ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

- మరింతగా దిగజారిన ఏపీ ఆర్థిక స్థితి..
- వైఎస్ జగన్ ఆందోళన
- ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్
- ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది
- మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది
- ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు



**తాడేపల్లి**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో దిగజారిన ఆర్థిక పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని గణాంకాలతో సహా పేర్కొన్నారాయన. కాగ్ విడుదల చేసిన మంత్లీ కీ ఇండికేటర్ ప్రకారం.. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని వైఎస్ జగన్ అభిప్రాయపడ్డారు. ఆ నివేదికలో.. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ వనరులు (పన్నులు, - మిగతా3లో



# రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

- పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం
- ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు
- ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి
- మత్స్యకారులు వేటకు వెళ్లకూడదు
- విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారుల వెల్లడి

# వందనం... అయోమయం



- తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు.
- అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు.
- అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన
- సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు
- దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు

**విజయవాడ**

తల్లికి వందనం పథకం అనేక మందికి అందలేదు. అనేక కారణాలతో పథకం వారికి అందకపోవడంతో గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తల్లికి వందనం పథకం కింద ఏడాదికి పదమూడు వేల రూపాయలు ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో అన్ని అర్హతలున్నా తమకు పథకం నగదుఅందలేదని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. సాంకేతిక కారణాలను చూపి వారికి నగదు జమ చేయలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తగా తల్లికి వందనం కోసం తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. - మిగతా3లో

# సైనికులకు న్యాయసేవ

భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనున్నారు. 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారతీయ సైనికులకు సాయం చేయనున్నారు. సొంత ఊళ్లకు దూరంగా దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, తమ కుటుంబ సభ్యులు కొన్నిసార్లు స్థానికంగా న్యాయపరమైన వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దాంతో దేశం కోసం సుదూర ప్రాంతాల్లో పోరాడుతున్న సైనికులు స్వగ్రామాలకు రావడం కష్టంగా మారుతుంది. అలాంటివారికి, తమ కుటుంబ సభ్యులకు న్యాయసేవ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ శ్రీనగర్‌లో జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ సదస్సులో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈమేరకు నిర్ణయం తీసుకోవడం సైనికులకు ఎంతో వెసులుబాటు కల్పిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో సాయుధ దళాలు చేసిన త్యాగాలను చూసి తీవ్రంగా చలించిపోయానని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. న్యాయవ్యవస్థ వారి శ్రేయస్సుకు మరింత ప్రత్యక్షంగా దోహదపడే మార్గాలను అన్వేషిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు.



**ఈ కార్యక్రమం ఉద్దేశం..**

సైనికులు విధుల్లో ఉన్నప్పుడు అపరిష్కృత ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఇతర చట్టపరమైన విషయాల నుంచి ఉపశమనం కలిగించేలా న్యాయసేవ అందిస్తారు.

సైనికులు వృత్తిపరమైన కారణాలతో కోర్టుకు హాజరు కాలేకపోయినా, కోర్టులో కుటుంబాలకు ప్రాతినిధ్యం వహించడానికి నల్సా రంగంలోకి దిగుతుంది.

ఇండియన్ ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఇతర పారామిలటరీ బలగాలు దీని పరిధిలోకి వస్తారు.

ప్యానెల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లకు సులభంగా అందుబాటులో ఉండేలా రాష్ట్రాల్లోని సైనిక్ వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేస్తారు.

కేసు పురోగతిని పర్యవేక్షించడానికి, సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి వీరు తోడ్పాటు అందిస్తారు.

# సరికొత్త మైలురాయిని చేరనున్న ఇస్రో..

## 30న నాసాతో కలిసి తొలిసారిగా నిసార్ మిషన్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో త్వరలో సరికొత్త మైలురాయిని చేరుకోనున్నది. నాసాకు చెందిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఈ నెల 30న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించనున్నది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ సైతం ధ్రువీకించారు. ఈ నెల 30న నిసార్ మిషన్‌ను ప్రయోగించనున్నట్లు తెలిపారు. జులై 30న సాయంత్రం 5.40 గంటలకు ఏపీలోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు నాసా తెలిపింది. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు. భారత్‌కు చెందిన ఇస్రో, అమెరికాకు చెందిన నాసా సంస్థలు సంయుక్తంగా మిషన్‌ను చేపడుతున్నది. ప్రయోగం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**కీలకం కానున్న ఉపగ్రహం..**

అత్యాధునిక టెక్నాలజీతో ఈ శాటిలైట్‌ను రూపొందించారు. దాంతో ప్రయోజనాలు సైతం అదేస్థాయిలో ఉంటాయని ఇస్రో వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూ వాతావరణంలో మార్పులపై అధ్యయనం, సముద్రాలపై అధ్యయనం చేయడంతో పాటు రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కాబోతున్నది. రెండుదేశాలు సంయుక్తంగా కలిసి రూపొందించిన శాటిలైట్‌కు నిసార్‌గా నామకరణం చేశారు. నాసా, ఇస్రో పేర్లు వచ్చేలా ఈ పేరు పెట్టారు. ఈ శాటిలైట్‌ను ఇస్రోకు చెందిన జీఎస్ఎల్వీ రాకెట్ (%+ూూం-ఖీ%18) మోసుకువెళ్లనున్నది. ఉపగ్రహాన్ని భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలో ప్రవేశపెడుతారు. తొలిసారిగా ఈ శాటిలైట్‌ను సార్ అనే టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందులో రెండురకాల రాడాలు ఉంటాయి. నాసా ఎల్ బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్ రాడార్లు ఉంటాయి. ఇవి దట్టమైన అడవుల్లో సైతం సమాచారాన్ని సేకరిస్తాయి. భూమి పొరల్లో కదలికలతో పాటు భూమిపై తేమశాతాన్ని కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అలాగే, ఉపరితల నీటి వనరుల మ్యాపింగ్, విపత్తు నిర్వహణతో పాటు అనేక కీలకమైన రంగాల్లో సేవలు అందిస్తుందని ఇస్రో తెలిపింది. భూకంపాలు, మంచు




పలకలల్లో మార్పులతో భూమిలో స్వల్ప పగుళ్లను ఈ ఉపగ్రహం గుర్తిస్తుంది.

**త్వరలో బ్లూబర్డ్-2 మిషన్..**

ఎస్ బ్యాండ్ పేలోడ్‌ను ఇస్రో అహ్మదాబాద్‌లోని ల్యాబ్‌లో అభివృద్ధి చేసింది. ఎల్ బ్యాండ్ పేలోడ్‌ను నాసాకు చెందిన జేపీఎల్ అభివృద్ధి చేసింది. రెండింటిని విలీనం చేస్తూ నిసార్ ఉపగ్రహంలో ఉపయోగిస్తున్నారు. ఈ సాంకేతికత, రాడార్ వ్యవస్థ సహాయంతో ఖచ్చితత్వంతో ఫొటోలు తీయొచ్చు. భూమి ఉపరితం హై రిజల్యూషన్ చిత్రాలు ప్రతిరోజు 12 తీస్తుంది. రెండురాడార్లు మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నా ద్వారా డేటాను సేకరిస్తాయి. ఉపగ్రహం 242 కిలోమీటర్ల వెడల్పు, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది. ఈ రెండూ భూమిపై పెరుగుతున్న, తగ్గుతున్న చెట్లు, మొక్కల సంఖ్యను గమనిస్తాయని ఇస్రో తెలిపింది. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ త్వరలోనే మున్ముందు పెద్ద మిషన్లు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్లూబర్డ్ 2 మిషన్ అనే వాణిజ్య ప్రయోగం చేపట్టబోతున్నట్లు తెలిపారు. తొలిసారిగా పీఎల్ఎల్వీ ఎల్-1ని ప్రయోగించబోతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రైవేటు పరిశ్రమలు అభివృద్ధి చేస్తున్నాయన్నారు. మోదీ మార్గదర్శకత్వంలో గగన్‌యాన్ మిషన్‌పై పని చేస్తున్నామని.. ఈ ఏడాది జీ-1 రాకెట్‌ను ప్రయోగిఇంచనున్నట్లు తెలిపారు. చంద్రుడిపై మానవయాత్ర గురించి స్పందిస్తూ ప్రధానమంత్రి ఈ ప్రాజెక్టును అధ్యయనం చేయాలని కోరారన్నారు. 2040 నాటికి చంద్రుడిపైకి ఆస్ట్రోనాట్స్‌ను దింపి.. తిరిగి సురక్షితంగా తీసుకురావాలని చెప్పారన్నారు. ఈ విషయంలో పని చేస్తున్నామన్నారు.

# ఇక చాలు.. గాజాలో పని ముగించండి

గాజాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌ను ఉధృతం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్‌ను కోరారు. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ సంస్థ తిరస్కరించింది. ఈ పరిణామంతో రగిలిపోయిన ట్రంప్.. ఆ సంస్థ కథ ముగించాల్సిందేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కాట్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ట్రంప్ మాట్లాడుతూ.. "మా ప్రతిపాదనే తిరస్కరిస్తారా?. వాళ్లకు(హమాస్) ఒప్పందం చేసుకోవాలనే ఆలోచన నిజంగా లేనట్లు ఉంది. వాళ్లు చావాలనుకుంటున్నారేమో. గాజాలో దాడులను ఉధృతం చేయండి. ప్రక్షాళన చేయండి?" అంటూ ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి పిలుపు ఇచ్చారాయన. హమాస్ ఒప్పందానికి సిద్ధంగా లేదు. ఎందుకంటే వారు శాంతికి కాకుండా హింసకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు చివరి బంధీల వద్దకు వచ్చాం. వాళ్లు ఒప్పందం చేయాలనుకోవడం లేదు. వాళ్లను వేటాడాల్సిందే అని ట్రంప్ అన్నారు. ట్రంప్ తరఫున పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్కాఫ్.. ఇజ్రాయెల్- హమాస్ చర్చల నుంచి వెనక్కి తగ్గుతున్నట్లు ప్రకటించారు. ఆ మరుసటిరోజే ట్రంప్ విరుచుకుపడడం గమనార్హం. విట్కాఫ్ ప్రకారం.. ప్రస్తుతానికి ఈ చర్చల నుంచి అమెరికా వెనక్కి తగ్గుతోంది. శాంతి ఒప్పందం పట్ల హమాస్ అంతగా ఆసక్తి చూపించడం లేదు. కొత్త ?వ్యూహం కోసం దోహా నుంచి తిరిగి వాషింగ్టన్ వెళ్తునట్లు తెలిపారాయన. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ పాలనను ముగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. హమాస్ నేత బాసెమ్ నైమ్ మాత్రం, చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి అని పేర్కొన్నారు. విట్కాఫ్




వ్యాఖ్యలు కేవలం ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఒత్తిడి కలిగించేందుకు చేసినవని విమర్శించారు. మరోవైపు.. మధ్యవర్తులు ఖతార్, ఈజిప్ట్ కూడా చర్చలు సానుకూలంగానే సాగుతున్నట్లు చెబుతున్నాయి. చర్చల్లో కొంత పురోగతి సాధించామని, చర్చలు నిలిపివేయడం సాధారణ ప్రక్రియ అని, అమెరికాతో కలిసి కాల్పుల విరమణ కోసం కోసం ప్రయత్నం కొనసాగిస్తామని చెప్పారు. ఇక.. గాజాలో మానవతా సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆహార కొరత, బాలలలో పోషకాహార లోపం, వందల మంది ఆకలితో మరణించడంలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వంటి సంస్థలు తక్షణ సహాయం అవసరం అని హెచ్చరిస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం ఆహారం సరిపడా పంపించామని, ఐరాసనే సరైన పంపిణీ చేయడం లేదని ఆరోపిస్తోంది.

## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా

**ఢిల్లీ:** తాను రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్ల నాటి అనుభవాలను, ఓ సంఘటనను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో శనివారం నిర్వహించిన సంసద్ రత్న అవార్డుల కార్యక్రమంలో మాట్లాడుతూ.. గతంలో లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ తో తొలిసారి భేటీ అయినప్పుడు ఆయనను స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని, దానికి ఆయన చివాట్లు పెట్టినట్లు వెల్లడించారు. సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని..దానివల్ల ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించానని రిజిజు తెలిపారు. దీంతో ఆగ్రహించిన సోమనాథ్ స్పీకర్‌తో జరుగుతున్న మొదటి సమావేశంలో ఇటువంటి విషయాలు చర్చించడానికి వచ్చారా అని తనను తీవ్రంగా మందలించారన్నారు. నాటి నుంచి అత్యున్నత పదవుల్లో ఉన్న వారి దృష్టికి ఎటువంటి సమస్యలు తీసుకువెళ్లాలి, వారితో ఎలా మాట్లాడాలనే విషయాలను తెలుసుకున్నానని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.





అదే విధంగా ప్రస్తుతం ప్రజలు ఎంపీల వద్దకు వచ్చి వారి వ్యక్తిగత ఫిర్యాదులు, మౌలిక సదుపాయాల కల్పన, చట్టపరమైన సమస్యలు వంటి విషయాలను పరిష్కరించాలని అడుగుతుంటారని అన్నారు. ఎంపీలను కలిసేటప్పుడు ప్రజలు ముఖ్యమైన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే రాజకీయ జీవితంలో ఉన్న వారికి ప్రత్యర్థి పార్టీల నాయకులు శత్రువులు కాదని అన్నారు. ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలందరినీ తాను సహోద్యోగులుగానే భావిస్తానని చెప్పారు.

## హిరాకుద్ జలాశయానికి వరదపోటు

**ఒడిశా, భువనేశ్వర్:** హిరాకుద్ జలాశయంలో వరద నీటి ఉధృతి పెరుగుతుంది. ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది. నీటి మట్టం నియంత్రణలో భాగంగా అంచెలంచెలుగా వరద నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం ఎడమ వైపు 13, కుడి వైపు ఏడు.. మొత్తం మీద 20 గేట్లు తెరిచి వరద నీటిని విడుదల చేస్తున్నారు.

జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తుండగా సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి దృష్ట్యా మిగిలిన గేట్లు తెరిచే విషయం ఖరారు చేస్తారని జల వనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ తెలిపారు. గురువారం నుంచి పలు చోట్ల ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. 15 జిల్లాల 43 మండలాల్లో 50 మిల్లీమీటర్లు పైబడి వర్షపాతం నమోదు అయినట్లు విభాగం సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే నదుల్లో నీటి మట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అన్ని నదుల నీటి మట్టం ప్రమాద సంకేతం దిగువన కొనసాగుతుందని సమాచారం.

## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం



**ముంబై:** వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై పెద్ద ప్రమాదం జరిగింది. 20 వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. సుమారు 16 మంది గాయపడ్డారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంత్రం ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేలోని సొరంగం ప్రవేశద్వారం వద్ద పెద్ద ప్రమాదం సంభవించింది. హైవేలోని లోనావాలా-ఖండాల ఘాట్ వద్ద కంటైనర్ వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. నియంత్రణ కోల్పోయిన ఆ కంటైనర్ ముందున్న ఒక వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో మందున్న పలు వాహనాలు వరుసగా ఢీకొన్నాయి. పలు కార్లతో సహా సుమారు 20 వాహనాలు దెబ్బతిన్నాయి. కాగా, ఈ భారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్‌లలో ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు పోలీసులు, ఎమర్జెన్సీ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ధ్వంసమైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు చాలా శ్రమించారు. వాహనాల రద్దీ తగ్గించడానికి ఇతర మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించారు. కాగా, ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై జరిగిన భారీ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..

## మార్నింగ్ కన్సల్ట్‌లో అత్యధిక రేటింగ్

**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈవిషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు. ఈ ఏడాది జులై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.



# బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

వెంట మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు కూడా సింగపూర్ లో పర్యటించనున్నారు. 27వ తేదీ ఉదయం 6 గంటలకు సింగపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న సిఎం చంద్రబాబు బృందం...పర్యటనలో తొలి రోజు మధ్యాహ్నం 2:00 గంటలకు ఓవిస్ ఆడిటోరియంలో జరిగే తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి సింగపూర్‌తో పాటు మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ తదితర దేశాల నుంచి తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలుగు డయాస్పోరా'కు దాదాపు 1,500 మంది ప్రతినిధులు హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిరుద్యోగ యువతకు భారత్ తో పాటు వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులను ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించేలా చేయటం , ఏపీ నుంచి ఎగుమతులు పెంచడానికి ఎన్నారైల ద్వారా అవసరమైన ప్రణాళికలు అమలు, నైపుణ్యాభివృద్ధి కల్పన ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన వంటి అంశాలపై తెలుగు డయాస్పోరా సమావేశం దృష్టి సారించనుంది. అలాగే తెలుగు డయాస్పోరా వేదిక నుంచి జీరో పావర్టీ మిషన్ లో భాగమైన పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలుగు పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలను సీఎం చంద్రబాబు కోరనున్నారు.

సింగపూర్ కు చేరుకున్న అనంతరం తొలి గంట నుంచే ముఖ్యమంత్రి వివిధ పారిశ్రామిక వేత్తలు, సింగపూర్ లో భారత హై కమిషనర్ లతో వరుసగా భేటీ కానున్నారు. విమానాశ్రయం నుంచి బస చేసే హోటల్ కు చేరుకున్న అనంతరం ముఖ్యమంత్రి సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ కానున్నారు. అనంతరం 11:30 గంటలకు సింగపూర్ లోని ప్రముఖ సంస్థ సుర్బనా జురాంగ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఎవర్‌సెండాయ్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ తన్ శ్రీ డాటో ఏ.కె. నాథన్ తో పెట్టుబడుల అంశంపై చర్చించనున్నారు. సాయంత్రం భారత హైకమీషనర్ నివాసంలో విందు సమావేశానికి ముఖ్యమంత్రి పాల్గోనున్నారు.

పర్యటనలో రెండో రోజు జూలై 28 తేదీన సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. నగరాలు, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరాభివృద్ధి ప్రణాళికలపై అధ్యయనం కోసం సింగూర్ లోని బిడదారి ఎస్టేట్ ను ముఖ్యమంత్రి బృందం సందర్శించనుంది. సస్టైనబుల్ అర్బన్ డెవలప్మెంట్ పై నిర్వహించే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు లోనూ సీఎం బృందం పాల్గోనుంది. యువతకు క్రీడలపై ఆసక్తి కలిగించేలా సింగపూర్ నిర్మించిన స్పోర్ట్స్ స్కూల్ ను కూడా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు సందర్శించనున్నారు. పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టు ఆధారిత ఎకో సిస్టం తదితర అంశాలను కూడా పరిశీలించేందుకు సీఎం చంద్రబాబు బృందం టువాస్ పోర్టులో పర్యటించనుంది. పెట్టుబడిదారులతో నెట్‌వర్కింగ్ కోసం ఆంధ్రప్రదేశ్ - సింగపూర్ బిజినెస్ ఫోరం నిర్వహించే రోడ్‌షో కార్యక్రమంలోనూ మ్యుమంత్రి పాల్గోంటారు.

ముఖ్యమంత్రి బృందం జూలై 29 తేదీన ఏఐ సింగపూర్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, కేప్పెల్ , జీఐసీ లాంటి ప్రముఖ సంస్థలతో వరుసగా భేటీ కానుంది. ఐటీ, ఫిన్ టెక్ బిజినెస్ రౌండ టేబుల్ లో 10కి పైగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమై చర్చలు జరుపనున్నారు. అనంతరం సింగపూర్ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. అలాగే సింగపూర్ మాజీ ప్రధాన మంత్రి లీ హ్సియన్ లూంగ్‌తో సమావేశం అవుతారు. సింగపూర్ లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐలాండ్ సందర్శించి పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌పై అధ్యయనం చేస్తారు. అలాగే సింగపూర్ లోని ప్రముఖ కంపెనీల సీఈఓల రౌండ్ టేబుల్ సమావేశంలో పోర్టులు, మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు.

నాలుగో రోజు పర్యటనలో భాగంగా జూలై 30 తేదీన సీఎం కేపిటా ల్యాండ్, సుమితోమో మిట్సుయి బ్యాంక్, టెమసెక్ సంస్థలతో సీఎం సమావేశం అవుతారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో సీఎం భేటీ కానున్నారు. జూలై 31 తేదీ సింగపూర్ హోం మంత్రి కే.షణ్ముగంతో పాటు స్థానిక ప్రతినిధులతో సమావేశం కానున్న సీఎం అదే రోజు రాత్రి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అవుతారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు మొత్తం 29 కార్యక్రమాలకు హాజరు కానున్నారు. అందులో 6 ప్రభుత్వ భేటీలు, 14 వన్-టు-వన్ సమావేశాలు. 4 సందర్శనలు, 3 రౌండ్ టేబుల్ సమావేశాలు, 2 డయాస్పోరా, రోడ్‌షో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ఐటీ, పరిశ్రమలు, అర్బన్ డెవలప్‌మెంట్, క్రీడలు, నౌకాశ్రయాలు, ఫిన్‌టెక్ రంగాల్లో అనేక అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలపై ముఖ్యమంత్రి చర్చలు జరుపుతారు. ఈ పర్యటన రాష్ట్రానికి అంతర్జాతీయ పెట్టుబడుల రాకకు గేట్‌వేగా నిలవనుంది. క్రీడారంగం అభివృద్ధి, పోర్ట్ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ముందడుగు పడనుంది.

# లొంగిపోయిన అగ్ర మావోయిస్టులు..

-మొదటిపేజీ తరువాయి

కమలేశ్, ప్రస్తుతం తూర్పు బస్తర్ డివిజనల్ కమిటీకి ఇన్‌చార్జ్‌గా పనిచేస్తూ, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో %గ్జాజవీ% హోదాలో ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో పలు ఆపరేషన్లలో వీరు కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ వైఫల్యాలు, కేంద్ర కమిటీ విధానాలపై విసుగు చెంది, ఈ సిద్ధాంతం ఇక చెలామణి అవ్వదని గ్రహించి లొంగిపోయినట్లు మావోయిస్టులు చెప్పారు. కమలేష్‌పై ఆంధ్రప్రదేశ్‌లో రూ.20 లక్షల రివార్డు, అరుణపై రూ.5 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మీడియాతో మాట్లాడారు. లొంగిపోయిన మావోయిస్టు దంపతులకు తక్షణ ఉపశమనంగా ఒక్కొక్కరికి రూ.20,000 చొప్పున చెక్కులను అందచేశామని తెలిపారు. అల్లురి సీతారామరాజు జిల్లాలో ఆపరేషన్ బృందాలు మావోయిస్టుల ఆయుధాలు, డంప్ స్వాధీనం చేసుకుందని చెప్పుకొచ్చారు. వీటిలో మొత్తం 18 ఆయుధాలు ఉన్నాయని.. రైఫిళ్లు, 606 లైవ్ రౌండ్లు, 37 కిలోల కార్డెక్స్ వైర్లు, ఇతర పరికరాలు ఉన్నాయని వెల్ల డించారు. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇటీవల ప్రజల్లో బాగా చైతన్యం వచ్చిందని.. పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు జాయింట్ ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఏపీ పోలీసులు ఫీల్డ్ లెవల్లో బాగా పని చేసి మంచి ఫలితాలు చూపించారని చెప్పుకొచ్చారు. వయలెన్స్ పోతేనే ఎక్కడైనా అభివృద్ధి సాధ్యమవుతుందని.. అందుకే వీటిపై ప్రధానంగా దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. గతంలో లొంగిపోయిన మావోయిస్టులకి కూడా నేడు రివార్డులు అందజేస్తున్నామని ప్రకటించారు. మావోయిస్టులు పునరాలోచన చేయాలని సూచించారు ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా.

హింసాత్మక ఘటనలతో సాధించేదేమీ లేదని స్పష్టం చేశారు. ఏపీ ఇప్పుడు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉద్ఘాటించారు. మావోయిస్టులు మీ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించాలని సూచించారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి వస్తే... ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మధ్య కాలంలో ఐదుసార్లు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఈ ఆపరేషన్లలో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందగా, వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు ఉదయ్, ఏపీ మావోయిస్టు కమిటీ సభ్యులు అరుణ, జగన్, డివిజనల్ మావోయిస్టు కమిటీ కార్యదర్శి రమేశ్ ఉన్నారని గుర్తుచేశారు. అలాగే వీరి నుంచి 8 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. %ఖ+% కేడర్‌లో ఇప్పటివరకు నలభై ఏడుమంది మావోయిస్టులు లొంగిపోయారని చెప్పుకొచ్చారు. విధుల్లో అద్భుత ఫలితాలు సాధించిన పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు. %ఖ+% కేడర్‌లో పనిచేస్తున్న మావోయిస్టులు అందరూ లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. సరెండర్ పాలసీ ప్రకారం మావోయిస్టుల లొంగుబాటుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సహకరిస్తోందని అన్నారు. మావోయిస్టులపై ఉన్న రివార్డ్‌తో పాటు, ఇంటి స్థలం, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఇరవై మంది ఏపీ వారు ఉన్నారని గుర్తుచేశారు. అందులో అయిదు మంది %గ్జాజవీ% హోదాలో ఉన్నట్లు తమకు సమాచారం ఉందని చెప్పారు. మావోయిస్టులు తమకు లొంగిపోకుండా సోషల్ ప్రాబ్లమ్ అని ఇంకా చెప్పడమనేది సరికాదని.. ఏపీలో ఎక్కడా ఇప్పుడు మావోయిస్టులు లేరని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో మావోయిస్టులు భాగస్వామ్యం కావాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా విజ్ఞప్తి చేశారు.

### గంజాయి రవాణాను చాలావరకు అరికట్టాం: డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

గంజాయిపై ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. గంజాయి రవాణా చేసే వారిపై క్విట్ ఎన్డీపీఎస్ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. గంజాయి రవాణాను చాలావరకు అరికట్టామని అన్నారు. గంజాయి సాగును పూర్తిగా నివారించి, ప్రత్యామ్నాయ పంటలు వేసేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ విధానం వల్ల చాలామంది గంజాయికి దూరంగా ఉంటున్నారని చెప్పుకొచ్చారు. ఏపీని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేలా పని చేస్తున్నామని వెల్లడించారు. గంజాయి అమ్మినా, కొన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆధారాలు లేని ఆరోపణలపై తాము స్పందించమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు

# బెజవాడ మెట్రో డిటైల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖ మెట్రో ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. జూలై 25న ప్రాజెక్టులకు టెండర్లు పిలుస్తోంది ప్రభుత్వం. ఈ క్రమంలో ప్రజలకు దీనిపై ఆసక్తి నెలకొంది. విజయవాడ మెట్రోలో ఏయే రూట్లలో వెళ్తాయి? విజయవాడ మెట్రోను పరిశీలిస్తే ఇది 66.2 కిలోమీటర్లు. దీన్ని ఫేజ్ 1ం, ఫేజ్ 1ః, ఫేజ్ 2ః మూడు భాగాలు చేశారు.


ఫేజ్ 1ం: గన్నవరం బస్టాండ్ నుంచి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు ఉంటుంది. దీని పొడవు 25.9కి.మీ. ఇందులో 23 కిలోమీటర్లు ఎలివేటెడ్ మెట్రో ఉంటుంది. అంటే హైదరాబాద్‌లో ఉన్నట్టు రోడ్డు పైన పిల్లర్లు వేసి ఆ పైన రైలు ట్రాక్ ఉంటుంది. 2.9 కిలోమీటర్ల మేర మాత్రం అండర్ గ్రౌండ్ మెట్రో ఉంటుంది. యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి దగ్గర అండర్ గ్రౌండ్ మెంట్రో ఉంటుంది.

ఫేజ్ 1ం రూట్, స్టాప్స్.. గన్నవరం బస్టాండ్, గన్నవరం, యోగాశ్రం, గన్నవరం ఎయిర్ పోర్టు, కీసరపల్లి, వేల్పూరు, గూడవల్లి, శ్రీచైతన్య కాలేజ్, నిడమానూరు రైల్వే స్టేషన్, నిడమానూరు, ఎనికేపల్లి, ఎంబీటీ

సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, మాచవరం డౌన్, సీతారాంపురం సిగ్నల్, బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ ఈస్ట్, రైల్వే స్టేషన్ సౌత్, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్. (అంటే ఒక రకంగా ఇది ఏలూరు రోడ్ రూట్ )

ఫేజ్ 1ః : విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.5 కి.మీ. మొత్తం ఎలివేటెడ్ కారిడార్ ఉంటుంది. భూగర్భంలో ఏమీ ఉండదు.

ఫేజ్ 1ం రూట్, స్టాప్స్ : పండిట్ నెహ్రూ బస్టాండ్, విక్టోరియా



మ్యూజియం, మున్సిపల్ స్టేడియం. టిక్కల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణా నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి,

పెనమలూరు వరకు ఉంటుంది. (అంటే ఇది ఒక రకంగా బందర్ రోడ్ రూట్). ఫేజ్ 1 మొత్తం 38.4 కిలోమీటర్లు

ఫేజ్ 2 : ఫేజ్-2 విషయానికి వస్తే విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి రిజర్వాయర్ స్టేషన్ వరకు ఉంటుంది. దీని పొడవు 27.8 కిలోమీటర్లు. ఇందులో కేవలం 4.7 కిలోమీటర్లు మాత్రమే ఎలివేటెడ్ కారిడార్. మిగిలిన 23.1 కిలోమీటర్ల రైలు మాత్రం అండర్ గ్రౌండ్ లోనే ఉంటుంది. అంటే బస్టాండ్ నుంచి అమరావతిలోకి ఎంట్రీ అయ్యేవరకు ఎలివేటెడ్ రాడార్ ఉంటుంది. అమరావతిలో మొత్తం అండర్ గ్రౌండ్ కారిడార్. ఫేజ్ 2లో కృష్ణానది మీద బ్రిడ్జిని కూడా నిర్మించాల్సి ఉంటుంది. ఫేజ్ 2 రూట్, స్టాప్స్ : విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, మహానాడు, కృష్ణా కెనాల్ జంక్షన్, పొల్కంపాడు, ఉండవల్లి సెంటర్, ఉండవల్లి, వెంకటపాలెం (తూర్పు), వెంకటపాలెం (పశ్చిమం), తాళ్లాయపాలెం, మందడం, ఉద్ధండరాయునిపాలెం, లింగాయపాలెం, ది స్క్వేర్ స్టేషన్, సెంట్రల్ పార్క్ స్టేషన్, సెరిమోనియల్ స్పేస్ స్టేషన్, అసెంబ్లీ స్టేషన్, ఎఫ్ జీ స్టేషన్, జీహెచ్‌స్టేషన్, అమరావతి రిజర్వాయర్ స్టేషన్

ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ప్రకారం.. విజయవాడ మెట్రో ఫేజ్ 1, ఫేజ్ 2 మొత్తం కలిపి 66.2 కిలోమీటర్లు. ప్రస్తుతం దీంట్లో ఫేజ్ 1 మీద ముందుకు వెళ్లనుంది ప్రభుత్వం. దీనికోసం రూ.10,118 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టుకు టెండర్లు పిలవనుంది. దీన్ని ఎప్పటిలోపు కంప్లీట్ చేయాలి? అనే అంశం టెండర్లలో పొందుపరచనుంది ప్రభుత్వం.

### మూడేళ్లలో పూర్తి

మెట్రో రైల్ ప్రాజెక్ట్ ను రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. 2014 ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ప్రకారం విశాఖపట్టణం, విజయవాడలలో మెట్రో రైల్ ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందన్నారు. ఫీజుబులిటీ రిపోర్టు స్టడీ చేయడానికి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కేంద్రం అనుమతించిన మేరకు మెట్రో రైల్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.విశాఖపట్టణంలో మెట్రో రైల్ కు టెండర్లు ఇవ్వడం జరిగిందని, నేడో, రేపో విజయవాడ మెట్రోకు టెండర్లు పిలవటం జరుగుతుందని నారాయణ తెలిపారు. కేంద్రం మెట్రో రైల్ నిర్మాణానికి పాలసీ మార్చిందని మారిన పాలసీ ప్రకారం మెట్రో నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అందుకనుగుణంగా నిన్న జరిగిన కేబినెట్ భేటీలో మెట్రో రైల్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ వాటాగా 20 శాతం, కేంద్రం వాటాగా 20, మిగతాది కేంద్రం అనుమతితో సాఫ్ట్ లోన్ ను 30 సంవత్సరాల కాలపరిమితితో తక్కువ వడ్డీ రేటుకు అంతర్జాతీయ సంస్థల నుంచి కేంద్రం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఫీజుబులిటీ చేపట్టి మెట్రో రైల్ నిర్మాణాన్ని చేపట్టకుండా పక్కన పడేసిందన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో రైళ్ల నిర్మాణాలను బెంగళూరు, హైద్రాబాద్, నాగపూర్ తదితర ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందని నారాయణ తెలిపారు.

## ప్రమాదంలో రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం

-మొదటిపేజీ తరువాయి

పన్నేతర ఆదాయాలు) అత్యంత మందగమనం చూపించాయని అన్నారాయన. జీఎస్‌టీ, సేల్స్ టాక్స్ ఆదాయాలు గత సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఆదాయాలు లేకపోగా శరవేగంగా అప్పులు పెరుగుతున్నాయ్ ప్రభుత్వ విధానాలతో ఏపీ అప్పుల్లో కూరుకుపోయింది మొదటి త్రైమాసికంలో రాష్ట్రంపై ఆర్థిక ఒత్తిడి ఏర్పడింది ఏపీలో ఆర్థిక స్థిరత్వం, నిర్వహణ సరిగా లేనేలేదు విభజనతో మొదలైన సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది ఏపీలో అవినీతి విపరీతంగా పెరిగిపోయింది ఖజానాకు రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది పన్ను ఆదాయం, పన్నేతర ఆదాయాలు పేలవంగా ఉన్నాయి గతేడాది త్రైమాసికంతో పోలిస్తే ఈ ఏడాది.. జీఎస్‌టీ ఆదాయాలు, అమ్మకపు పన్ను ఆదాయాలు తక్కువగా ఉన్నాయి కొన్ని శాఖల్లో అత్యంత అధ్వాన్నమైన వృద్ధిరేటు ఉంది రాష్ట్ర సొంత ఆదాయాలు కేవలం 3.47 శాతం మాత్రమే పెరిగాయి కేంద్రం నుంచి వచ్చే ఆదాయాలతో సహా మొత్తం ఆదాయాలు 6.14 శాతం మాత్రమే పెరిగింది అప్పులు మాత్రం మూడు నెలల్లో ఏకంగా.. 15.61శాతం వేగంతో పెరిగాయి ఇది ఏపీపై ఆర్థిక ఒత్తిడికి సంకేతం అని జగన్ అన్నారు. అలాగే.. చంద్రబాబు ప్రభుత్వం ఖర్చులు, సొంత ఆదాయాలపై కాకుండా అప్పులపై ఆధారపడుతున్నాయని, ఇది ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా మారిందని జగన్ అభిప్రాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అప్పులపై చంద్రబాబు చేసిన తప్పుడు లెక్కల ప్రచారం(రూ.14 లక్షల కోట్లంటూ..) గురించి తెలిసిందే. అంతేకాదు.. ఆ సమయంలో ఏపీ మరో శ్రీలంక అయిపోతోందంటూ గగ్గోలు పెట్టారాయన. అయితే మొత్తంగా జగన్ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.3,39,580 కోట్లు మాత్రమేనని కూటమి ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఇంకోవైపు.. ప్రతీ మంగళవారాన్ని అప్పుల వారంగా మార్చేసుకున్న చంద్రబాబు, కేవలం 12 నెలల్లోనే 1,37,546 లక్షల కోట్ల అప్పు చేయడం విశేషం.

## ఏపీ మద్యం కేసు..

## నిందితుల నివాసాల్లో సిట్ సోదాలు

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో దూకుడు పెంచారు సిట్ అధికారులు. హైదరాబాద్‌లో శనివారం జులై 24) పలు ప్రాంతాల్లో కీలక సోదాలు నిర్వహించారు. జగన్‌కు చెందిన భారతీ సిమెంట్స్‌లో సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. సిట్ ఇప్పటికే అరెస్టు చేసిన బాలాజీ గోవిందప్ప భారతీ సిమెంట్స్‌లో డైరెక్టర్‌గా ఉండటంతో ఆ కంపెనీలో సోదాలు చేపట్టారు. రాజ్ కసిరెడ్డికి చెందిన రీసోర్స్ వన్ కంపెనీలో కూడా సిట్ సోదాలు చేశారు. ఇప్పటికే అరెస్టు అయిన చాణక్యకు చెందిన టీ గ్రిల్ రెస్టా రెంట్‌లో కూడా సోదాలు ప్రారంభించారు సిట్ అధికారులు. కార్యాలయాల్లో సోదాలతో పాటు ఎవరెవరూ ఎక్కడెక్కడ సమావేశం అయ్యారు, ఎన్నిసార్లు భేటీ అయ్యారనే అంశాలపై సాంకేతిక ఆధారాలతో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. బంజారాహిల్స్ భారతి సిమెంట్ కార్యాలయంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. భారతి సిమెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో డాక్యుమెంట్లని సిట్ అధికారులు పరిశీలిస్తున్నారు. ఆరుమందితో కూడిన సిట్ బృందం సోదాలు నిర్వహిస్తున్నారు. ఏపీ లిక్కర్ స్కాం భారతి సిమెంట్ కేంద్రంగా నడిచిందని అనుమానాలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.3500 కోట్ల స్కామ్ వ్యవహారంలో విచారణ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో ఆరు డెన్లకు భారతి సిమెంట్ నుంచే ముడుపులు తరలించినట్లు గుర్తించారు. భారతీ సిమెంట్‌లో మద్యం సరఫరా కంపెనీలు, డిస్టలరీల యజమానులతో సమావేశాలు నిర్వహించినట్లు అధికారుల విచారణలో తేలింది. ఈ సమావేశాల అనంతరం ముడుపులను భారతీ సిమెంట్ కంపెనీలో అందజేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు.

## రాబోయే రెండు రోజులు ఏపీలో వర్షాలే.. వర్షాలు

విశాఖపట్నం: వాయుగుండం క్రమంగా బలహీనపడి ప్రస్తుతం జార్ఖండ్ పరిసర ప్రాంతంలో కొనసాగుతుంది. ఇది మరింతగా బలహీన పడుతోందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళఖాతంపైన ఉన్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారిందని వెల్లడించారు. మరోవైపు విదర్భ నుంచి చత్తీస్‌ఘడ్ మీదుగా ఉత్తర బంగాళఖాతం వరకు ద్రోణి కొనసాగుతోందని వివరించారు. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రెండు రోజులు పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. ఒకటి, రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. శ్రీకాకుళం, అల్లూరి, మన్యం, ఏలూరు జిల్లాలో శనివారం భారీ నుంచి అతీ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పారు. ఉత్తరకోస్తాలో విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉందని... ఒకటి రెండుచోట్ల అతీభారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. దక్షిణ కోస్తాలో పలుచోట్ల వర్షాలు పడతాయని... ఒకటి, రెండుచోట్ల భారీ వర్షాలు పడతాయని తెలిపారు. ఉత్తరకోస్తా తీరం వెంట బలమైన ఈదురు గాలులు ఉంటాయని... ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లకూడదని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## వందనం...అయోమయం

-మొదటిపేజీ తరువాయి

తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం నగదు ఇంకా జమకాక పోవడంతో తల్లిదండ్రులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో ఆందోళన చెందుతున్నారు. గ్రామ సచివాలయం సిబ్బందికి వెళ్లి ఫిర్యాదు చేసినా తాము ఫిర్యాదును రెయిజ్ చేశామని, కొద్దిరోజులు ఓపిక పట్టాలని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు.అయినా సరే తల్లికి వందనం పథకం నగదు జమ కావడంతో ఆలస్యం అవుతుండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సూపర్ సిక్స్ లో ఒకటైన తల్లికి వందనం పథకం ఇంకా కొంతమంది తల్లుల ఖాతాలోకి జమ కాక పోవడాన్ని ప్రశ్నిస్తున్నారు.సచివాలయం దగ్గరికి వెళ్లి తల్లికి వందనం నగదు మాకు జమ కాలేదని అడిగితే కొంతమందికి విద్యుత్తు బిల్లు మూడు వందల యూనిట్లు దాటడం అని చూపిస్తుందని చెబుతున్నారు. అయితే అత్యధికంగా వచ్చిన విద్యుత్తు బిల్లులకు సంబంధించి విద్యుత్తు శాఖ అధికారుల వద్దకు వెళ్లి అడిగితే వారు మాత్రం అక్కడ అప్ డేట్ అయిందని చెబుతున్నారు. తల్లిదండ్రులు కరెంట్ ఆఫీస్ లో క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకుని మరలా సచివాలయం దగ్గరికి వచ్చి సమర్పించినా కానీ నగదు జమ కావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సచివాలయంలో ఇంకా నగదు ఎందుకు జమ కాలేదని అడిగితే తాము గ్రీవెన్స్ పెట్టామని, అది అలాగే ఉందని చెబుతున్నారు. విద్యుత్తు శాఖ సిబ్బంది దీనికి సంబంధించిన డేటా ప్రభుత్వానికి ఇంకా అందించారో లేదు తెలియదంటున్నారు. గ్రీవెన్స్ లో మాత్రం కంప్లైంట్ అలాగే ఉండటంతో నగదు జమ కావడం లేదు. దీనిపై ప్రజాప్రతినిధులతో పాటు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటికి వస్తున్న ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు

## పెద్ద ప్రయత్నంలో సీఎం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడే నిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. ప్రధానినరేంద్ర మోదీ రీ లాంచ్ చేసిన తర్వాత అమరావతి పనులు వేగం అందుకున్నాయి. ఇక ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. శాశ్వత భవనాల నిర్మాణాన్ని మొదటిదశ పనులను మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇక ఈ లోపు అమరావతికి అవసరమైన సొబగులు అద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని ఉండేందుకు చంద్రబాబు డ్రీమ్ ప్రాజెక్టుకు వేగంగా అడుగులు పడుతున్నాయి.అందులో భాగంగా అమరావతిలో అంతర్జాతీయ ఎయిర్ పోర్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రస్తుతం విజయవాడకు గన్నవరం ఎయిర్ పోర్టు ఉన్నప్పటికీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని కూడా డిసైడ్ అయ్యారు. ఇందుకోసం మరో నలభై వేల ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించే లక్ష్యంగా అడుగులు పడుతున్నాయి. రైతులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. రైతులు కూడా తమ భూములను ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అదే జరిగితే మొత్తం డెబ్భయి వేలఎకరాల్లో రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతుంది.

సంపాదకీయం

# అణుశక్తిని మానవాళి శ్రేయస్సుకే..

రెండో ప్రపంచ మహా యుద్ధం మానవ చరిత్రలో అత్యంత ఘోరమైన పరిణామాలను మిగిల్చింది. 1945లో జపాన్ దేశంలోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా సంయుక్త రాష్ట్రాలు వేసిన అణు బాంబుల ధ్వంసం లక్షలాది మంది అమాయక ప్రజల ప్రాణాలను హరించడమే కాదు, అక్కడి జీవ వ్యవస్థను శాశ్వతంగా ప్రభావితం చేసింది. ఈ ఘోర ఘట్టాల తరువాత అణుశక్తి అనే పదానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక భయానక భావం ఏర్పడింది. ఇదే సమయంలో అదే శక్తిని మానవాభివృద్ధికి శాంతియుతంగా వినియోగించ వచ్చని విశ్వాసంతో, 1953 డిసెంబరు 8న అమెరికా అధ్యక్షుడు డ్వైట్ డి ఐజెన్ హవర్ ఐక్యరాజ్య సమితి ప్రధాన సభలో "శాంతి కోసం అణుశక్తి" అనే ప్రసంగం ద్వారా ఒక అభూత పూర్వమైన ఆలోచనను ప్రపంచ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రసంగం ప్రభావంతో అనేక దేశాలు అణుశక్తిని నియంత్రితంగా, శ్రేయస్సుకు అనుకూలంగా వినియోగించాలనే సంకల్పాన్ని పొందాయి.దీని ఫలితంగా 1956లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో 82 దేశాల ప్రతినిధులు సమావేశమై అంతర్జాతీయ స్థాయిలో ఒక అణుశక్తి సంస్థను ఏర్పరచాల్సిన అవసరాన్ని గుర్తించి దాని కోసం చట్టబద్ధంగా ఏర్పాట్లు చేశారు. ఈ చట్టం ప్రకారం 1957 జూలై 29న అనేక దేశాలు అంగీకార పత్రాలపై సంతకాలు చేయగా, అదే తేదీని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఆవిర్భావ దినంగా గుర్తించారు. ఆగష్టు 1, 1957న ఈ సంస్థ కార్యనిర్వాహకంగా తన విధులను ప్రారంభించింది. ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ప్రధాన కార్యాలయం ఉన్న ఈ సంస్థ ప్రస్తుతం 178 దేశాలను సభ్యులుగా కలిగి ఉంది. అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే పరిమితం చేయాలనే సంకల్పంతో ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా అణుశక్తి వినియోగంపై పర్యవేక్షణ, నియంత్రణ, సహకారం వంటి కర్తవ్యాలను నిర్వర్తిస్తోంది. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అణుశక్తిని నాశనానికి కాదు, మానవాళి శ్రేయస్సుకు ఉపయుక్తంగా మలచడం. విద్యుత్ ఉత్పత్తి, వ్యాధి నివారణ, వ్యవసాయ పరిశోధన, నీటి శుద్ధి వంటి అనేక రంగాలలో అణుశక్తిని వినియోగించేందుకు మార్గదర్శకత్వం కల్పించడం సంస్థ ధ్యేయంగా ఉంది. ఈ లక్ష్యాల సాధనకు ప్రపంచం లోని అణుశక్తి కేంద్రాలపై తనిఖీలు నిర్వహించడం, భద్రతా ప్రమాణాలను రూపొందించడం, సాంకేతిక సహకారాన్ని అందించడం, శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అణు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, ఆయుధాల తయారీని నిరోధించేందుకు సంస్థ నిరంతరంగా చర్యలు తీసుకుంటోంది.ఈ సంస్థ అణుశక్తిని శాంతికోసం వినియోగించే దిశగా చేసిన విశేష కృషికి గుర్తింపుగా 2005లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. ఇది ఈ సంస్థతోపాటు అప్పటి ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఎల్ బరదైకి కూడా వరించింది. అణుశక్తి వ్యాప్తిని నిరోధించడంలో, శాంతియుత అవసరాలకు దాన్ని వినియోగించడంలో, ప్రపంచ దేశాల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో చేసిన కృషికి ఇది ప్రశంసాపాత్రమైన గుర్తింపు. భారత దేశం ఈ సంస్థలో 1957 నుంచే సభ్య దేశంగా కొనసాగుతోంది. భారత దేశానికి అణుశక్తి రంగంలో విశేష అనుభవం, స్వావలంబన ఉన్నప్పటికీ, అణుశక్తి వ్యాప్తిని నిరోధించే ఒప్పందంపై అభ్యంతరాలు ఉన్నందున దాని పక్కన నిలిచి, ఐఎఇఏతో సాంకేతిక, శాస్త్రీయ పరంగా సహకార బంధం కొనసాగిస్తూ ఉంది. 2008లో భారత దేశం అమెరికాతో శాంతియుత అణుశక్తి ఒప్పందం చేసుకున్న సందర్భంగా, ఐఎఇఏతో ప్రత్యేక పర్యవేక్షణ ఒప్పందానికి అంగీకరించింది. దీని ప్రకారం భారత దేశంలోని కొన్ని అణుశక్తి కేంద్రాలు ఈ సంస్థ పర్యవేక్షణకు లోబడి ఉన్నాయి.భారత దేశంలో ప్రస్తుతం 22 అణు విద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో కొన్ని కేంద్రాలు అంతర్జాతీయ పర్యవేక్షణలో ఉన్నాయి. భారత అణుశక్తి శాఖ, భాభా అణు పరిశోధన సంస్థ, అణు విద్యుత్ సంస్థ, అంతరిక్ష పరిశోధన సంస్థ తదితర శాస్త్రీయ సంస్థలు ఐఎఇఏ సహకారంతో అనేక అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలలో పాలుపంచు కుంటున్నాయి. వ్యవసాయ రంగంలో విత్తనాల అభివృద్ధి, కీటక నాశక పరిశోధనలు, నీటి పరిశుద్ధత విశ్లేషణ, వ్యాధి నిర్ధారణ పరికరాలు, క్యాన్సర్ చికిత్సల్లో న్యూక్లియర్ వైద్యం వంటివి ఈ సంస్థ సహకారంతో భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాలుగా నిలిచాయి. ప్రపంచ వ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు పదిశాతం వరకు అణుశక్తిపై ఆధార పడుతున్నది. శుద్ధమైన, కాలుష్య రహిత శక్తి మూలంగా అణు శక్తికి ప్రాధాన్యం పెరుగుతున్నది. కానీ, అణు ప్రమాదాల భద్రతపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఐఎఇఏ భద్రతా ప్రమాణాలను మరింత కఠినతరం చేసింది. ఉక్రెయిన్‌లోని జాపొరిజ్యా అణుశక్తి కేంద్రంపై యుద్ధ భయాలు నెలకొన్న సందర్భంలో ఐఎఇఏ నేరుగా తన పరిశీలకులను పంపించి భద్రతా నివేదికలు అందజేయడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నమ్మకాన్ని ఏర్పరిచింది. ఇరాన్ అణుశక్తి ఒప్పందం, ఉత్తర కొరియా అణు పరీక్షలపై పర్యవేక్షణ వంటి వ్యవహారాలలో కూడా సంస్థ తన పాత్రను బలంగా నిలబెట్టుకుంది. 1957 జూలై 29న స్థాపితమైన అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నేడు శాంతికోసం శాస్త్రీయంగా, నియంత్రితంగా అణుశక్తిని వినియోగించే దిశగా విశ్వ వ్యాప్తంగా మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని వినియోగించాలన్న సంకల్పాన్ని నెరవేర్చే దిశగా వ్యవహరించిన ఈ సంస్థ అణుశక్తికి కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. నాశనానికి మార్గమైంది అన్న నెగిటివ్ అభిప్రాయాన్ని తొలగించి, శాంతి కోసం వినియోగించే శక్తిగా అణుశక్తిని మలచ గలమని ప్రపంచానికి చాటి చెప్పింది. శాస్త్రీయ విజ్ఞానాన్ని మానవ సంక్షేమానికి ఉపయోగించే దిశగా ఐఎఇఏ చేస్తున్న కృషి అభినందనీయం. భవిష్యత్ తరం అవసరాల కోసం భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, జాగ్రత్తగా అణుశక్తిని వినియోగించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ ఐఎఇఏ మానవాళికి సుస్థిర అభివృద్ధి దిశగా వెలుగు చూపుతున్నది.

# పిల్లల జీవితాల్లో కీలక భూమిక అమ్మనాన్నలదే !



"మాతృదేవోభవ, పితృదేవోభవ" అంటున్నది హిందూ సమాజం. అమ్మ లేనిదే జన్మ లేదు. నాన్న లేనిదే లోక జ్ఞానం కలగదు. అమ్మ బుడిబుడి అడుగులు వేయిస్తే, నాన్న బిడ్డ చేయి పట్టి లోకాన్ని పరిచయం చేస్తాడు. అమ్మ నాన్నలే ఆది దేవతలు. శిశువుకు తొలి గురువు అమ్మ అయితే రెండవ గురువుగా నాన్న నిలుస్తాడు. పిల్లల్ని కనడానికి ముందు నుంచే అమ్మనాన్నలు సంతానవృద్ధి కోసం తమ జీవితాలను అంకితం చేస్తారు. గర్భం దాల్చిన అమ్మ నవ మాసాలు కడుపులో బిడ్డను మోసి, పోషించి, ప్రసవ వేదనను అనుభవించి, బిడ్డను కని, తను పునర్జన్మను పొంది మురిసి పోతుంది. శిశు దశ నుంచి పెరిగే ప్రతి క్షణం నాన్న పాత్రతో పాటు త్యాగం అనన్యసామాన్యంగా ఉంటుంది. అమ్మనాన్నలకు పిల్లలే ప్రపంచం, వారి అభివృద్ధే ఆనందం, వారి నవ్వులే తమ అంతిమ లక్ష్యం అని మనకు తెలుసు. తల్లితండ్రులు అయ్యే వరకు అమ్మనాన్నల పాత్ర మనకు పూర్తిగా అవగతం కాదు. నేటి డిజిటల్ యుగంలో పిల్లలకు, తల్లితండ్రులకు మధ్య ఏవో తెలియని తెరలు అడ్డుపడుతున్నాయి. తల్లితండ్రులు పిల్లలతో గడపడానికి విలువైన సమయమే సన్నపూసైంది. తల్లిదండ్రుల ప్రాధాన్యాన్ని గ్రహించి, వారితో జీవితకాలం చేతిలో చేయి వేసి నడవడం, పిల్లలతో తల్లిదండ్రుల సంబంధాలు బలపడడం, జీవిత చరమాంకంలో తల్లితండ్రులకు ఆసరాగా ఊతకర్ర వలె నిలవడం అనే లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని నాటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ తీసుకున్న నిర్ణయం మేరకు ప్రతి ఏట నాలుగవ ఆదివారం, అనగా 27 జూలై 2025 రోజున "నేషనల్ పేరెంట్స్ డే లేదా జాతీయ తల్లితండ్రుల దినోత్సవం" పాటించడం 1995 నుంచి ఆనవాయితీగా మారింది. తల్లితండ్రులు పంచే బేషరతు ప్రేమ, పెంపకంలో చూపే ప్రత్యేక శ్రద్ధ, పిల్లల ఎదుగుదలలో చూపే అలుపెరుగని తపనలకు ప్రత్యామ్నాయం లేదు. పిల్లలు ఎదిగిన తర్వాత తమ తల్లితండ్రులను అక్కున చేర్చుకొని, ఊత కర్రగా మారి, వారి ఆయురారోగ్యాలకు మనస్ఫూర్తిగా దోహదపడాలి, అమ్మానాన్నల రుణం కొంతైనా తీర్చుకునే ప్రయత్నాలు చేయాలి. తల్లి ప్రత్యక్ష పేగు బంధం పరమ పవిత్రం. తండ్రి తెర వెనుక త్యాగాలు పిల్లల ఎదుగుదలకు మూల స్థంభాలు. జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం రోజున తమ జన్మ ప్రదాతలను తగు రీతిలో దైవ సమానంగా సన్మానించుకోవాలి. కుటుంబ పెద్దలుగా తల్లితండ్రులు తమ పిల్లలకు జీవితకాలం పాటు రక్షణ గొడుగులు. కుటుంబానికి ఇల్లు తండ్రి అయితే ఆ ఇంటి దర్వాజకు ఆకు పచ్చ తోరణం, గడపకు పసుపు పారాణి లాంటి శుభం అమ్మ అవుతుంది. 2025 జాతీయ తల్లితండ్రుల దినం వేదికగా ఎదిగిన పిల్లలకు తల్లితండ్రులను చూసుకునే బాధ్యతలను వివరించడం జరగాలి. తల్లితండ్రులు పిల్లలకు భావోద్వేగ మద్దతు, అవసర పోషణను అందించడం, ఉజ్వల భవితకు బాటలు వేయడం, లోక జ్ఞానాన్ని అందించడం, సంస్కారాలను నూరి పోయడం, క్రమశిక్షణ కల్పించగలగడం లాంటి ప్రధాన అంశాలపై దృష్టి పెడతారు. వృద్ధ తల్లిదండ్రులు పిల్లల నుండి ఆప్యాయతను మాత్రమే కోరుకుంటారని నేటి యువత తెలుసుకోవాలి. పిల్లల శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక అభివృద్ధికి అమ్మానాన్నలు హద్దులు లేని మద్దతు ఇస్తారు. పిల్లల కనీస అవసరాలను తీర్చడం, విద్యాబుద్ధులు నేర్పించడం, సంరక్షణ బాధ్యతలు తీసుకోవడం, నైతిక శిక్షణను ఇవ్వడం, ప్రోత్సాహ స్ఫూర్తిని అందించడం, వివిధ సమయాల్లో అవసర సహాయం చేయడం, అవ్యాజమైన ప్రేమ – అనంతమైన ఆప్యాయతలను పంచడం, మానవ సంబంధాలను ఏర్పరచడం లాంటి గురుతర బాధ్యతలను తల్లిదండ్రులు స్వచ్ఛందంగా, తమ జీవిత ఏకైక లక్ష్యంగా తీసుకుంటారు. అలాంటి అమ్మానాన్నలను ఎదిగిన పిల్లలు చక్కగా, గౌరవంగా, భాధ్యతగా, ఆప్యాయంగా చూసుకోవడం, వారి త్యాగాలకు ధీటుగా పిల్లలు తిరిగి రుణం తీర్చుకోవడం కనీస కర్తవ్యం అని తెలుసుకొని మసలు కోవాలి. అమ్మానాన్నలను ఆది దేవతలుగా భావించాలి, వారి రుణాన్ని కొంతైనా తీర్చుకునే విశ్వ ప్రయత్నం చేయాలి.

# మూత్రపిండాల వైద్యంలో ఆద్యుడు

భారతదేశ వైద్య రంగ చరిత్రలో అత్యంత గౌరవనీయ స్థానం పొందిన వైద్యులలో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ ముందుంటారు. ఆయనే భారత దేశంలో మొట్టమొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన శస్త్ర వైద్యుడు. ఆయన విజ్ఞాన పూరిత వైద్య నైపుణ్యంతో పాటు దేశ ప్రజల ఆరోగ్య సేవలో చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా పద్మశ్రీ అవార్డు వరించింది. దేశానికి వైద్యపరంగా మార్గ దర్శకుడిగా నిలిచిన ఈ మహోన్నత వ్యక్తిత్వం గల వైద్యుని జీవితాన్ని, సేవలను సవివరంగా విశ్లేషిద్దాం.డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ 1937 జూలై 27న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని బదౌన్ జిల్లాలోని నౌలిహరనాథ్పూర్ గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య తర్వాత లక్నో విశ్వ విద్యాలయానికి అనుబంధంగా ఉన్న కింగ్ జార్జ్ మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్హతలు పొందారు. 1961లో ఎంబీబీఎస్, 1964లో ఎంఎస్ (జనరల్ సర్జరీ) పూర్తి చేశారు. తరువాత 1974లో ఇంటర్నేషనల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్, 1977లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ సర్టిఫికెట్లను పొందారు. ఈ సాంప్రదాయ, అంతర్జాతీయ ప్రమాణాల నైపుణ్యం ఆయనకు వైద్యరంగంలో విశిష్ట స్థానం కల్పించింది. 1973లో చండీగఢ్‌లోని ప్రఖ్యాత పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ లో ఆయన నేతృత్వంలో భారతదేశపు మొట్టమొదటి మూత్రపిండ మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ ఆపరేషన్ వైద్య చరిత్రలో ఘనతను సాధించిన మైలురాయిగా నిలిచింది. ఆ కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పరిమితంగా ఉండగా, ఓ రోగికి కొత్త జీవితం ప్రసాదించడం అతని వైద్య నైపుణ్యం, ధైర్యానికి అద్భుత ఉదాహరణ. ఇది కేవలం వైద్య విజయం కాదు, దేశ ప్రజారోగ్య చరిత్రలో ఒక గొప్ప ఉపాధి క్షేత్రాన్ని తెరలేపిన సంఘటన. ఆయన వైద్య సేవలు ఢిల్లీ ప్రభుత్వాసుపత్రులలో, ముఖ్యంగా రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రి, గ్రేటర్ కాలకజీ ఆసుపత్రి వంటి ప్రఖ్యాత ఆసుపత్రులలో కొనసాగాయి. ఆయన శస్త్ర వైద్య విభాగానికి నాయకత్వం వహిస్తూ అనేకమంది శిక్షణ పొందిన వైద్యులను ట్రాన్స్ప్లాంటేషన్ స్పెషలిస్టులుగా తీర్చిదిద్దారు. కేవలం రోగుల సేవే కాకుండా, వైద్య విద్యార్థుల విద్యను, పరిశోధనను ప్రోత్సహించారు. ట్రాన్స్ప్లాంటేషన్‌కు సంబంధిత నైతిక, న్యాయపరమైన విధానాల రూపకల్పన లోనూ ఆయన గణనీయమైన పాత్ర పోషించారు.ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 1982లో పద్మశ్రీ అవార్డుతో డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్‌ను సత్కరించింది. మూత్రపిండ మార్పిడి శస్త్ర చికిత్సల రంగంలో భారత దేశంలో ఈ అవార్డు అందుకున్న మొట్టమొదటి వైద్యుడు ఆయనే. అంతేకాకుండా, దేశ అధ్యక్షులు నీలం సంజీవ రెడ్డి, జ్ఞానీ జైల్ సింగ్, ఆర్. వెంకటరామన్‌లకు గౌరవ వైద్యుడిగా సేవలందించారు. ఇది ఆయన వైద్య నైపుణ్యానికి, వ్యక్తిత్వ మహిమాన్వితానికి అద్దం పడే ఘనత.ఆయన సేవా భావాన్ని, దాతృత్వాన్ని మరింత విస్తరించేందుకు "రాజ్ వీర్ సింగ్ యాదవ్ ఫౌండేషన్" స్థాపించ బడింది. ఈ సంస్థ భారతీయ సమాజాల్లో ఆరోగ్య, విద్య, సాధికారత తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది.డాక్టర్ యాదవ్ 2016 ఫిబ్రవరి 4న మరణించారు. ఆయన మరణం దేశ వైద్య సమాజానికి తీరని లోటు. కానీ ఆయన వేసిన పునాదులపై వేలాది మంది వైద్యులు నేడు దేశవ్యాప్తంగా మూత్రపిండ మార్పిడి సేవలందిస్తున్నారు. ఆయన చూపించిన మార్గం, నిబద్ధత, మానవతా విలువలు వైద్యసేవలోనూ, సామాజిక రంగాల్లోనూ చిరస్థాయిగా నిలుస్తాయి. వైద్య విజ్ఞానానికి, సేవాభావానికి మహోన్నత ప్రతీకగా నిలిచిన డాక్టర్ రాజ్ వీర్ సింగ్ యాదవ్ గురించి చెప్పినప్పుడు "వైద్యో నారాయణో హరిః" అన్న వాక్యం సహజంగా గుర్తుకు వస్తుంది. ఆయన జీవితానికి, సేవా యాత్రకు అదే యథార్థ కీర్తి.

# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్

"నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహామతిః, స్మరామ్యాం గ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం" ఆంధ్ర ప్రదేశ్ లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంకల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరథుడైన ఆంగ్లేయ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమా చరించే భాగ్యం కలిగిందన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకాశమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్లు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్లు చాలామంది కనిపిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 - జూలై 24, 1899) బ్రిటిషు సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828–29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు. కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మాణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు. అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్టను కాటన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియో గించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుంది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు.

# ముద్రగడ ఆరోగ్యం మెరుగుపడాలని ఏలేశ్వరం మండల,టౌన్ నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





కాపు ఉద్యమ నేత,మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని యర్రవరం ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద వైసీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేపట్టారు .గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏలేశ్వరం మండల పార్టీ మరియు నగర పంచాయతీ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,శిడగం వెంకటేశ్వరరావు,వైసిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు మరియు పార్టీ శ్రేణులు అభిమానులు కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.నూటొక్క (101) కొబ్బరికాయలు కొట్టి ముద్రగడ పద్మనాభ ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు,సామంతుల సూర్య కుమార్,గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, ఓలేటి చంటిబాబు, పసల నాగేశ్వరరావు, గుమ్ములూరి వెంకట రమణ ,జువ్విన వీర్రాజు, వాగు బలరాం ,గుల్లంపూడి గంగాధర్, బుద్ద నానాజీ, నాగేశ్వరరావు,నీరుకొండ అర్జున ,దెయ్యాల విష్ణు,బర్రె బాలాజీ, కేలంగి వీరబాబు, పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరయ్యారు

# గిరిజన సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి

**బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**




**రాయచోటి జూలై 26 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని గిరిజన వసతి గృహాలు, పాఠశాలలోని విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గిరిజన పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చేపడుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించి హాస్టల్ వార్డెన్ లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ...గిరిజన పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న మరమ్మత్తుల పనులను నాణ్యతతో చేపట్టడంతో పాటు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం పాఠశాలలు వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను పిల్లలకి అందించాలన్నారు. స్టడీ అవర్ కు సంబంధించి టీచర్లు సక్రమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లలు గైర్హాజరు కాకుండా చూడాలన్నారు. అలాగే ఏఎన్ఎంలకు కేటాయించిన విధులను పర్యవేక్షిస్తూ సక్రమంగా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 10 తరగతి వరకు చదువుతున్న అమ్మాయిలు రెండు రోజుల కంటే ఎక్కువగా హాజరుకాని పక్షంలో సంబంధిత ఉపాధ్యాయులు, వార్డెన్లు స్వయంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విషయాన్ని తెలుసుకొని పాఠశాలలక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దారులు, మండల అభివృద్ధి అధికారులు తరచుగా పర్యవేక్షించి సంబంధిత నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలు తరగతి గదులలో లైట్లు, ఫ్యాన్లు తదితర సదుపాయాలను పరిశీలించి అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే త్రాగునీటి వసతి, టాయిలెట్లు విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేయించేందుకు చర్యలు తీసుకోవాలని డిటిడబ్ల్యుఓను కలెక్టర్ ఆదేశించారు. వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు అవసరమైతే దాతల సహకారం తీసుకొని ఏర్పాట్లు చేసేందుకు సంబంధిత తాసిల్దార్లు, ఎంపీడీవోలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా పిల్లలకు నులిపురుగుల మాత్రలు, ఐరన్ టాబ్లెట్ లు, ఆరోగ్య సూచనలు వారికి షెడ్యూల్ ప్రకారం అందించే విధంగా చూడాలని అన్నారు. పిల్లలు హాజరు కాలేకపోయినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని తెలిపారు. పిల్లల హాజరు విషయంలో శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా బాలికల హాజరుపై మరింత జాగ్రత్త వహించాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. బాల్య వివాహాలు అత్యంత ప్రమాదకరమని ఏ ప్రాంతంలో జరిగిన నిరోధించేందుకు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినా, ప్రోత్సహించినా బాల్య వివాహాల నిషేధ చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని బాల్య వివాహాల నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ తెలుగుదేశం పార్టీ లీగల్సేల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డ జన్మదిన వేడుకలు




**గుంతకల్లు జూలై 26 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయం నందు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు గుంతకల్లు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచలపాడు వెంకటేశ్వర్లు,మురళి లాలూ స్వామి,గోవిందు,యుగంధర్, కాంట్రాక్టర్ గోపాల్, కౌన్సిలర్ మెహర్ నిషా,మద్దిలేటి,సుధా, మస్తాన్,ఆలూరు వీరేష్,వినోద్ కుమార్,రాము, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు. అనురాగ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి జన్మదిన సందర్భం గా ఆయన వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకు న్నారు.అనంతరం వృద్ధులకు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు.వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. వారుకున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది.ప్రతి సంవత్సరం జన్మదిన సందర్భంగా అనురాగ వృద్ధాశ్రమ నందు ఉన్న వృద్ధులకు అన్నదానం చేస్తూ, ఉంటానని వారికి వస్తున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంటారని ఈ సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు.

# తిరుపతి లో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి సి రాయులు గారి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.



**జూలై 26 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రముఖ పారిశ్రామికవేత్త, కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు గారి జన్మదిన సందర్భంగా ఈరోజు ఉదయం తిరువానూరు రోడ్ లోని శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా డాక్టర్ సి సి రాయులు గారు హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ వాకర్ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతిరోజు అందరూ వాకింగ్ చేయాలని, ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలియజేశారు. అలాగే వాకర్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగినది. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానానికి తిరుమల లో అన్నదాన ట్రస్ట్ కార్యక్రమానికి డాక్టర్ పి రాయులు గారి జన్మదిన పురస్కరించుకొని రూపాయలు 10,00,000%-%10 లక్షల రూపాయలు విరాళముగా ఇవ్వడం జరిగినది. అనంతరం గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో డాక్టర్ పీసీ రాయులు గారి జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాడాక్టర్ పి సి రాయులు గారు హాజరయ్యారు, గౌరవ అతిథులుగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి గారు, బలాగే నిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ గారు హాజరయ్యారు. " మొదటగా కేక్ కట్ చేసి అనంతరం 1,000 మంది పేద ప్రజలకు అన్నదాన వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పిసి రాయులు గారు మాట్లాడుతూ నా జన్మదిన వేడుక సందర్భంగా అనేక కార్యక్రమాలు ఈరోజు నిర్వహించుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరములుగా అనేక నిరంతర కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా పేద విద్యార్థులకు పుస్తకాలు, కళాశాలలకు దెన్కులు, గ్రామీణ ప్రాంతాలలో అనేక వైద్య శిబిరాలు నిర్వహణ చేయడం జరిగిందని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక కార్యక్రమాలు చేశామని, జోవిడ్ సమయంలో అనేకమంది బాధితులకు సహాయ సహకారాలు అందించామని, రాయలసీమ జిల్లాలలో అనేక కార్యక్రమాలు 6 ప్రజలకు నిర్వహించామని, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు సాయంత్రం తిరుపతిలోని కచవి ఆడిటోరియంలో కస్తూరివా గాంధీ కేంద్ర ట్రస్ట్ వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతాయని, ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ గౌరవనీయులు డాక్టర్ వెంకటేశ్వర్ ఐపిఎస్ గారు హాజరు అవుతారని, తిరుపతి జిల్లా కలెక్టర్ గారి ద్వారా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ వేడుకలు లాంచింగ్ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సినీ హీరోయిన్ శ్రీమతి నిరోషా అలాగే స్థానిక శాసనసభ్యులు, స్థానిక నాయకులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పుర ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు రామంచి శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ పి సి రాయలు నిరంతర సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, తిరుపతి జిల్లాలోని అనేక గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని వారికి ఆ భగవంతుడు మంచి ఆయుష్ ను ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ పిసి రాయులు నిరంతర సేవా కార్యక్రమా లను కొనియాడుతూ వారిని అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమ ంలో శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎం ఎల్ నాయుడు, విజయ్ కుమార్, జయదేవ రాజు, ఉమాపతి, డాక్టర్ రెడ్డప్ప, డాక్టర్ ఏ ఆర్ రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, బండి మధుసూదన్ రెడ్డి, గాడే సుబ్రహ్మణ్యం రెడ్డి, కే విజయభాస్కర్ రెడ్డి, ట్రస్ట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అమ్మ నాన్న పవన్ కళ్యాణ్ పౌండేషన్ వితరణ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూలై 26.** పట్టణంలోని 17వ వార్డులో నివసిస్తున్న ఒక పేద కుటుంబానికి స్థానిక అమ్మా నాన్న పవన్ కళ్యాణ్ పౌండేషన్ సభ్యులు శనివారం రెండు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు, బియ్యం అందించారు. కుటుంబ యజమాని తామరపల్లి సుబ్రహ్మణ్యం పక్షవాతంకు గురయి మంచానికి పరిమితమై జీవనం సాగిస్తున్నారు. వారికి ముగ్గురు సంతానం ఉన్నారు. కుటుంబ జీవనం అత్యంత కష్టతరంగా సాగుతుండటంతో వారు ఫౌండేషన్‌ను సహాయం కోరారు. వారి కుటుంబ పరిస్థితులు చూసి స్పందించిన పౌండేషన్ సభ్యులు చెన్నంశెట్టి గోవర్ధన్ , కేసరి జయ బాబు,తానింకి రాజా, మామిడిపల్లి కృష్ణ కడలి సత్య అవినాష్ ,మహేష్ తదితరులు వారి ఇంటికి వెళ్లి వస్తు సహాయం అందించారు. సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు పౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగ అసోసియేషన్ ప్రారంభం.



**జూలై 26 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగ అసోసియేషన్ ప్రారంబించారు ఈ కార్యక్రమానికి అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ లోని ఆర్ అండ్ డి న్యూ మెటీరియల్స్ టెస్టింగ్ విభాగానికి చెందిన డా. శ్రీధర్ నాయుడు డి గారు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఇతర ముఖ్య అతిథుల్లో ప్రొఫెసర్ పి. మల్లికార్జున (ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్), డా. డి. హిమబిందు ( కోఆర్డినేటర్ మరియు అసోసియేషన్ అధ్యక్షురాలు), డా. ఎస్. శృతి (ఉపాధ్యక్షురాలు), శ్రీమతి డి. నర్మిత (ఫ్యాకల్టీ కోఆర్డినేటర్), సి హెచ్.సిరి చందనా (కార్యదర్శి), సివి. స్వేత మరియు బి.వి.వి. సంగణ శ్రీ (జాయింట్ కార్యదర్శులు) పాల్గొన్నారు. డా. శ్రీధర్ నాయుడు గారు "ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్" పై ఆసక్తికరమైన గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఆయన విద్యార్థి అసోసియేషన్ల ప్రాముఖ్యతను వివరించారు మరియు వాటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎలా అభివృద్ధికి దోహదపడతుందో చెప్పారు. అలాగే, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించి, విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం వివిధ కెరీర్ మార్గాలను అన్వేషించాలని ప్రోత్సహించారు.ం

## 21వ డివిజన్లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

**ఆముదాల తులసీదాస్**



**జూలై 26 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి,యం.ఆర్.పల్లి, "21వ" డివిజన్,"257 "వ బూత్ నందు,శనివారం "సుపరిపాలనలో" " తొలి అడుగు "కార్యక్రమంలో, ఇంటింటి "సర్వే" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆముదాల తులసీదాస్ "కూటమి ప్రభుత్వం" చేస్తున్న అభివృద్ధిపై వివరిస్తూ, అలాగే అచ్చటి ప్రజల అభిప్రాయాలను వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలో సమస్యను పరిష్కరించే విధంగా జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని "తెలుగుదేశం పార్టీ" నూతనంగా నియమించిన "21"వ డివిజన్ అధ్యక్షుడు: కోటేశ్వరరావు పర్యవేక్షణలో,బూత్ "కన్వీనర్లు" రవి కుమార్ రెడ్డప్ప , మధుసూదన్ జమున , అనిత రాజు పాల్గొనడం జరిగింది.

## పౌరసరఫరాల విభాగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం

**జగ్గయ్య చెరువులో కొత్త రేషన్ షాపుల ప్రారంభం జనసేన ఆధ్వర్యంలో వేడుకలు**



**కాకినాడ జులై 26 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, పిఠాపురం టౌన్‌లోని జగ్గయ్య చెరువు వద్ద నూతన రేషన్ షాపులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి అభిమానం గుర్తుగా పాలాభిషేకం నిర్వహించి, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను మరింత వైభవంగా చేశారు.

## కాలువలో పూడిక తీయించి రైతులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జులై 26 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం వద్ద హంద్రీనీవా జలాలు ప్రవేశించి న సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గంగ పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కసాపురం నుండి పాతకొత్తచెరువు కి హంద్రీనీవా జలాలు వెళ్లే మార్గంలో కాలువ లు పూర్తిగా పూడికతో మునిగిపోవడం వల్ల కొన్ని పంట పొలాలు మునిగిపో తాయి అని రైతులు ఎమ్మెల్యే కి అభ్యర్థించగా ఎమ్మెల్యే శుక్రవారం రోజున సొంత నిధులతో జేసీబీ సాయం తో కాలువ పూడిక తీయించి రైతులకు అండగా నిలిచారు. ఈసందర్భంగా రైతులు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి ఆదేశం మేరకు

తక్షణమే అక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ లో చుట్టూ కంపచెట్లు తొలగింపు చేసిన నూతన చైర్మన్ ఎస్ఎండి డాక్టర్ షఫీ నాయక్


త్వరలో రైతులకు అదే మార్కెట్ యార్డ్ నందు జీవాల సంతకు ఏర్పాట్లు





**లక్కిరెడ్డిపల్లి జులై 26 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో రామాపురం రోడ్డు నందు మార్కెట్ యార్డ్ లోపల చాలా కాలం నుండి కంపచెట్లు విపరీతంగా పెరిగిపోవడం చూసి గతంలో ఎవరు కూడా పట్టించుకోకుండా ఉండడంతో రాష్ట్ర మంత్రి ఆదేశం మేరకు మార్కెట్ యార్డ్ లో తక్షణమే చర్య డాక్టర్ షఫీ నాయక్ జెసిబి ద్వారా కంపుచెట్లను తొలగింపు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత హయాంలో చుట్టం చూపుగా వస్తూపోతూ రావడం జరిగింది ఎటువంటి అభివృద్ధి లేదు నాడు కూటమి ప్రభుత్వంలో ఎక్కడ కూడా అభివృద్ధి కనపడుతుందని నారా చంద్రబాబుతోనే అభివృద్ధి సృష్టికర్త మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పట్టించడం జరిగింది. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతూ మండలాల్లో ప్రజలకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా ఏం అడిగినా వెంటనే స్పందించి బోరు వేపుతున్నారు. నేనున్నానను అని బోరోసిస్తున్న నాయకుడు కి అదేవిధంగా త్వరలో అదే మార్కెట్ యార్డ్ నందు జీవాలు సంత ఏర్పాటు చేస్తామని రామాపురానికి కొన్ని గ్రామాలు దూరంగా ఉన్నాయని రాత్రి వేళలో ఇబ్బందిగా ఉంటే సంత కూడా శ్రీకారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది మల్లి నాయుడు అలీ తెదేప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను గుమ్మనూరు నారాయణస్వామి సన్మానించిన ఏ జి పి లాయర్ హేమాద్రి





**గుంతకల్లు జు'లై 26 (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం గుంతకల్లు పట్టణంలోని 12వ వార్డు నందు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా 12 వ వార్డు కు వచ్చిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామిని మరియు టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు ని, కూటమి నాయకులను అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏ జి పి) లాయర్ హేమాద్రి అతని సతీమణి న్యాయవాది గంగావతి వారిని తన గృహానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు,గుమ్మనూరు నారాయణ స్వామికి శాలువాలు పూలమా లలు వేసి ఘనంగా సన్మానించి,తేనేటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లాయర్ లక్ష్మీ నారాయణ,రవీంద్ర కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు జూలై 26 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి శనివారం పట్టణంలోని 10వ వార్డు మరియు 12 వ వార్డుల నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు బాణసంచాలో పేలుస్తూ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక కథలుగేరి నందు ఉన్న మారమ్మ దేవాలయం నందు ఎమ్మెల్యే పూజలు నిర్వహించా రు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజలను కలసి వారి సమస్యల ను ప్రత్యక్షంగా అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమని ప్రజలవద్దకు పంపుతు న్నారని చంద్రబాబు ముఖ్య మంత్రి అయ్యాక అవ్వా తాతలకు పెన్షన్ 4000వేలు చేసారు,మహిళలకు సంవత్స రానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నారు,మరీ ముఖ్యంగా తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసారని,ఇంతకుముందు ప్రభుత్వం లో ఇంట్లో ఒకరికి మాత్రమే అమ్మ ఒడి పథకం కింద డబ్బులు ఇచ్చే వారు, మన కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజా సంక్షేమం కోరే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ప్రజలకు మేలు చేసేందుకు సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలు అన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని,తప్పకుండా ప్రజలందరూ మళ్ళీ చంద్రబాబు ని ఆశీర్వదించా లని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు 10వ వార్డు మరియు 12వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించే ప్రతీఒక్క ఉద్యోగి





**కాకినాడ జిల్లా జగ్గంపేట కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఇటు గ్రామస్తులు తోపాటు అటు ప్రజాప్రతినిధులు యొక్క మన్ననలను సొంతం చేసుకోగలుగుతారని టి.డి.పి సీనియర్ రాజకీయ నాయకులు అలాగే గెద్దనాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అయిన సూరిశెట్టి వెంకట శివ వివరించారు. కిర్లంపూడి మండలం గెద్దానపల్లి గ్రామంలో బదిలీపై వెళు తున్న సచివాలయ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన సత్కార సభలో వెంకట శివ, భూపాలపట్నం సర్పంచ్ వీరంరెడ్డి కాశి బాబు తో పాటు ముఖ్య అతిధిగా విచ్చేసి సభికులను ఉద్దేశించి వారు పైవిధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కొత్త కాలనీలో ఉన్న సచివాలయ భవనంలో గ్రామ మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ నాయకత్వంలో చోటుచేసుకుంది. ముందుగా ముఖ్య అతిథిలు తోపాటు పలువురి మండల ప్రముఖులు చేతులమీదుగా బదిలీ అయినా ఉద్యోగుల సేవలను ప్రశంసిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ టి.డి.పి నాయకులు సూరిసెట్టి వెంకటశివ మాట్లాడుతూ గ్రామంలో ఉద్యోగులు ఎవరైనా నిజాయితీగా సేవలందించేందుకు ముందుకు సాగాలని ఆయన కోరారు. అట్టివారికి తమ అభిమాన ఎమ్మెల్యే అయినా జ్యోతుల నెహ్రూ తోపాటు తాము కూడా వెన్నుదన్నుగా నిలుస్తామని వెంకట శివ ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఆ నేపథ్యంలోనే నూతన ఉద్యోగస్తుల్లో స్ఫూర్తి నింపేందుకు ఈ విధమైన కార్యక్రమాన్ని తన హయంలో నిర్వహించడం జరిగిందని మాజీ సర్పంచ్ అన్నారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ నాయకులు కాశీబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ, హైస్కూలు ప్రధాన ఉపాధ్యాయులు దంతులూరి వెంకటపతి రాజు, మండల ఏ.పి.ఎం శరకణం వేదకుమారీ, లెక్కలు మాస్టర్ శరకణం వెంకటరమణ, గ్రామ కార్యదర్శి సాధన, వి.ఎ.ఓ ఆకుల సురేష్, వాఖ్యాత పురుషోత్తం మాస్టర్, అలాగే నాయకులు బీసెట్టి సూరిబాబు, కాళ్ళ వెంకటేష్, మోగిల్ల అప్పలియ్య, మొల్లేటి గంగరావు, సూరిసెట్టి శ్రీనివాసు, పెధకంశెట్టి మల్లారావు, గుడాల చిట్టిబాబు అలాగే తదితర గ్రామస్తులు గ్రామ మహిళలు సచివాలయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ పది లక్షల చోరీ కేసు ఛేదన

బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీసుల సాహసం



**బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం** దమ్మనవారిపాలెంలో జూలై 17న చోటుచేసుకున్న భారీ చోరీ కేసును బాపట్ల రూరల్ సర్కిల్ పోలీసులు స్వల్ప వ్యవధిలోనే ఛేదించారు. ఫిర్యాదుదారు పిట్ల పెద వెంకట రెడ్డి ఇంటి నుంచి దొంగలు 10 లక్షల రూపాయల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు దోచుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ కేసులో నలుగురు సభ్యుల అంతరాష్ట్ర దొంగల ముఠా నిందితులలో ముగ్గురైన జన దివ్య శేఖర్ (రాజమండ్రి), మరుప్రోలు నాగేంద్రరెడ్డి (బాపట్ల), లంక హర్షవర్ధన్ (రాజమండ్రి) లను బాపట్ల మార్కెట్ యార్డ్ వద్ద శుక్రవారం సాయంత్రం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచారు. ప్రధాన నిందితుడు పులి సురేష్ పరారీలో ఉండగా, అతని కోసం గాలింపు కొనసాగుతోంది. ముఠా సభ్యులు గతంలో జైళ్లలో పరిచయం కలిగి కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీకి వాడిన పద్ధతులను పోలీసులు గుర్తించి సాంకేతిక ఆధారాలతో అరెస్టులు నిర్వహించారు. ఈ కేసులో 117 గ్రాముల బంగారం, 550 గ్రాముల వెండి, 5000 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు ఛేదనలో తమ నైపుణ్యం చాటిన బాపట్ల రూరల్ సీఐ హరి కృష్ణ, కర్లపాలెం ఎస్ఐ రవీంద్ర, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## స్కూల్లో సమస్య తీర్చిన దాత

వైఎస్ఆర్సిపి దిన్నేపాటి గజేంద్ర రెడ్డి

ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ రఫీ



లకిరెడ్డిపల్లి జూలై 26 ( ప్రజా జ్యోతి) లక్కిరెడ్డిపల్లి మండలంలో దీన్నేపాడు గ్రామం హరిజనవాడ నందు స్కూల్ ఆవరణలో గత కొంతకాలంగా ఇబ్బంది ఎదురవుతున్న సమస్య చిన్నపిల్లలకు త్రాగునీరుతో ఇబ్బంది పడుతుంటే యువకులు కమ్మటి ఆంజనేయులు చుక్క రాంబాబు తెలియజేయగా వెంటనే స్పందించి నూతన 2000 డ్రమ్మును కొనుగోలు చేసి పైప్ లైన్ చేపించి పిల్లలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చిన దాత దిన్నేపాటి గజేంద్ర రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శీను, దామోదర్ , ఓబులేసు, నాగరాజా, ఓబులేసు, రామయ్య, రెడ్డయ్య , బాబు, రతీప్, దర్బార్, మోహన్ బాబు కృష్ణ హరి ఆంజనేయులు , వెంకటరమణ , మదన్ మోహన్ రవి శ్రీను, లక్మయ్య జయరామ ,తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమర వీరులకు ఘన నివాళులు



**బాపట్ల జూలై 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బాపట్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు పాల్గొని, కార్గిల్ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులకు పూలమాలలతో నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన చందోలు గ్రామానికి చెందిన హాజీ బాషా, నిజాంపట్నం కు చెందిన మస్తాన్ వలీ చిత్రపటాలకు ప్రత్యేక నివాళులు అర్పించారు. బాపట్లలో వార్ మెమోరియల్ నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వరకు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించి, కలాం విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, నాయకులు చలికొండ వెంకట కృష్ణారావు, షేక్ మొహినుద్దీన్, పీతా సారధి, పువ్వాడ యల్లమంద, బంగారు బాబు, బాబు నాగేంద్ర, గుదే రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## కూలే దశలో కర్లెమ్మ వంతెన..

శిధిలావస్థలో బ్రిడ్జి ..అనుక్షణం ప్రయాణం భయం భయం...





**కొత్తూరు జూలై 26, ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న కర్లెమ్మ గ్రామం వద్ద హడ్డు భంగి గెడ్డ పై ఉన్న వంతెన శిధిలావస్థకు చేరుకుంది. సుమారు 1832సం" .బ్రిటీషు వారి కాలంలో ప్రాంతంలో నిర్మించబడిన పలు వంతేనలలో ఇదీ ఒకటి. కర్లెమ్మ కొరమ గ్రామాల మధ్య ఉన్న గెడ్డ పై వంతెన 2003 వ సంవత్సరంలో కూలింది. దీనికి ఆనుకుని అప్పట్లో డైవర్షన్ రోడ్డున నిర్మించి రాకపోకలను పునరుద్ధరించారు . కర్లెమ్మ వంతెన కూలితే మళ్ళీ ఆనాటి పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశాలు ఉన్నాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్న ఈ ప్రాంత ప్రజలు అధికారులు, పాలకులు తక్షణమేస్పందించాలని

# భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన పదాధికారుల తొలి సమావేశం..





**పాతపట్నం జూలై 26, ప్రజా జ్యోతి న్యూస్..** భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన పదాధికారుల తొలి సమావేశం శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి తో పాటు, ముఖ్య అతిథిగా ఎచ్చెర్ల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు,జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు తో పాటు కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు గుర్తు పెట్టుకుని బూత్ స్థాయిలో కార్యకర్తలను ఏ విధంగా బలోపేతం చేసుకొని వారితో కలిసి ఎలా ముందుకు వెళ్లాలో అనే అంశం పైన, పదాధికారుల విధి విధానాల గురించి క్లుప్తంగా వివరించి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు పూడి తిరుపతిరావు ,అట్టాడ రవిబాబ్జి, సెవ్వనా ఉమామహేశ్వరీ, బిర్లంగి ఉమామహేశ్వరీ, చల్లా వెంకటేశ్వరరావు,గాంధీ,సలాన రాఘవ, అదేవిధంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శులు పెడాడా సూరపునాయుడు,చింతు పాపారావు,నూతన జిల్లా ఉపాధ్యక్షులు, నూతన జిల్లా సెక్రటరీలు,నూతన జిల్లా ఐ.టి కన్వీనర్,నూతన జిల్లా సోషల్ మీడియా కన్వినర్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

# చీరాలలో పి4, చేనేత అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

**బాపట్ల జూలై 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తేవడమే లక్ష్యంగా పి4 విధానం అమలవుతోందని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. చీరాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షలో ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వితంతువులు, అనాధులు వంటి ఆర్థికంగా వెనుకబడినవారికి మార్గదర్శకుల సహకారంతో జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు వివరించారు. కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించడం గర్వకారణమని అన్నారు. ఈ అవార్డును చేనేత కళాకారులకు అంకితమిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. మెప్మా, వెలుగు పరిధిలోని డ్వాక్రా సంఘాలకు రూ.13 కోట్ల రుణాలు చెక్కులుగా పంపిణీ చేశారు. పి4 కింద 8,405 బంగారు కుటుంబాల్లో 4,400 కు మార్గదర్శులు ఏర్పాటయ్యాయని, మిగిలిన కుటుంబాలకు త్వరితగతిన గుర్తింపు ఇవ్వాలని సూచించారు. దేవంగిపురిలో 26 ఎకరాల్లో హ్యాండ్లూమ్ పార్క్ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. చీరాల ఎమ్మెల్యే ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ, పి4 కింద దత్తత తీసుకున్న అత్యంత నిరుపేద వృద్ధులకు అవసరమైన మద్దతు అందిస్తున్నట్టు తెలిపారు. మానవతా దృక్పథంతో చేనేతలకు విరివిగా ముద్ర రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ ఎం. సాంబశివరావు, డిఆర్డీఏ పీడీ



శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాగోలపల్లి కో - ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనపర్తి. ప్రసాద్

**తాళ్లపూడి, జులై26, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూ డి మండలం రాగోలపల్లి సొసైటీఅధ్యక్షులుగా అనపర్తి ప్రసాద్మరియు డైరెక్టర్లు గాబాలం.చందర్రావు ,చలపాటి .శివరామకృష్ణ పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొవ్వూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వం రావు హాజరయ్యారు .గ్రామ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజల మధ్య అత్యంత అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అనపర్తిప్రసాద్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసే ఈ అవకాశాన్ని కల్పించి ననియోజకవర్గ నాయకులు పెండ్యాల. అచ్చిబాబు ,ఎమ్మెల్యే ముప్పిడ వెంకటేశ్వరరా వుకిధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం తో బాధ్యతలు అప్పజెప్పిన ఈ భాధ్యతను సక్రమంగా నిర్వహించి రైతులకుఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సొసైటీలో ఏ సమస్య వచ్చినా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతులు వ్యవసాయ రుణాలు మరియు బంగారంపై రుణాలకు ప్రైవేట్ బ్యాంకులు చుట్టూతిరగకుండా రైతులు కోసం ప్రభుత్వం సొంత ఊర్లలోనే రైతులకు బ్యాంకులు అందుబాటులో ఉండాలని సొసైటిలనుస్థాపించ దంజరిగిందనిమరియుతక్కువ వడ్డీకిరుణాలు అందించాలనేదే ఈ సొసైటీ ఉద్దేశాలని ఆయన అన్నారు .ప్రస్తుతం బ్యాంకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుందని 51 ఎంక్వయిరీ పూర్తయిన తర్వాత బ్యాంకు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత అధ్యక్ష బాధ్యత ముళ్ళ కిరీటమని గతప్రభుత్వంలో రైతులకు ధాన్యం డబ్బులుకూడా సమయా నికిఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో దాన్యం తరలించిన 24గంటల్లో పే రైతు ఖాతాలలో డబ్బు జమఅవుతుందని తెలియజేశారు. రైతులకు కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు రిలీజ్ చేసిన వెంటనేరాష్ట్రప్రభుత్వం 14000 రూపాయలు జత చేసి 20వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రం 6000 రూపాయలు రైతులకుకేటాయిస్తే రాష్ట్రం 1500 రూపాయలు జమ చేసి 7500 రైతులకు ఇచ్చేవారనిఅన్నారు. ఎన్నో ఏళ్లుగా కొవ్వాడ కాలువ పొంగి రైతులకు తీవ్ర నష్టం జరిగేదని ప్రస్తుతం మూడు కోట్ల రూపాయలతో ఈ గ్రామం నుండే పనులు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ గ్రామం మారుమూల గ్రామమని అడవి ప్రాంతంగా ఉండటం పాముల బెడద ఎక్కువగా ఉండటంచేత పశువులకు ఇన్సూరెన్స్ చేసు కోవాల్సిందిగా రైతులను కోరా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల .శ్రీరామ్ ,కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, యువగళం



టీం సభ్యులు కాకర్లసత్యేంద్ర, కూచిపూడిగణపతి ,దుగ్గిరాల,జ శ్రీనివాస్ బ్యాంక్ సిబ్బంది మరియు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి సుపరి పాలన

**తాళ్లపూడి, జులై 26, ప్రజాజ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన కాలంలో ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని అందించిందని, ప్రతీ గ్రామంలో అభివృద్ధి చేసిందని చేసిన ప్రతీ కార్యక్రమాన్ని సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లితెలియజేయాలని కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలంబల్లిపాడు గ్రామంలో శనివారం సూపర్ పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో నిర్వహించారు. కూటమిప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత అన్నీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకం పథకాలు అమలు చేశామని ఆగష్టు 15 న, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయబోతున్నామని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామనిఅన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి పూర్తి భరోసా ఇస్తామనిఅన్నారు. అంతేకాకుండా గ్రామంలోఏవైనాసమస్యలు ఉంటే అర్హత ఉండి పథకాలు ఏమైనా పేదలకు అందకపోతే స్థానిక నాయకులకు



తెలియపరచవచ్చని అన్నారు. లేదా ప్రతి శుక్రవారం కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీ సమస్యలను నేరుగా తెలియపరచవచ్చునని అన్నారు. గ్రామంలోని పలు సమస్యలను గమనించిన ఎమ్మెల్యే సమస్యలను సరిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

# నవుదూరులో వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం ఘనంగా

**కాకినాడ జూలై 26 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం నవుదూరు గ్రామంలో వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం శనివారం ఘనంగా నిర్వహించబడింది. పద్దాల వెంకమ్మ ఆలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ముదునూరి ప్రసాద్ మురళీకృష్ణం రాజు హాజరయ్యారు. భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకటరాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాలతో పాటు జిల్లా ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు,




జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## పిట్టలవానిపాలెంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ

### పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి



**బాపట్ల జూలై 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలోని పిట్టలవానిపాలెం మండలం గోకరాజు నల్లిబోయిన వారి పాలెం మరియు పిట్టలవానిపాలెం గ్రామాల్లో శనివారం జరిగిన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి పాల్గొన్నారు. గ్రామస్తులతో ప్రత్యక్షంగా ముఖాముఖి చర్చలు జరిపిన ఆయన, టీడీపీ పాలనలో ప్రజలకు జరిగిన మోసాలను వివరించారు. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరితంగా వాగ్దానాలు చేసి, రైతులు, మహిళలు, యువతను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. పేదలకు ఇళ్ళు, ఉద్యోగాలు, రుణ మాఫీ వంటి వాగ్దానాలు నెరవేర్చకపోయినందుకు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని చెప్పారు. ప్రజలు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలంలో పొందిన సంక్షేమ పథకాలు, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వచ్చిన నిధులు, హక్కు ఆధారిత పాలనను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. వాస్తవాలు తెలుసుకుని ఓటు వేసే సమయంలో మోసపోయిన గతాన్ని మరువకూడదని సూచించారు. నేడు గ్రామస్థాయిలో జరిగిన చర్చల్లో మహిళలు, వృద్ధులు, రైతులు తమ సమస్యలను తెలియజేయగా, కోన రఘుపతి ఆయా సమస్యలపై స్పందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువజన సభ్యులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ రచ్చబండకు విశేష స్పందన ఇచ్చారు.

## అరవీడు గ్రామం కొత్తపల్లెలో ప్రజలు,

### పార్టీ కార్యకర్తలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి



**గాలివీడు జులై 26(ప్రజా జ్యోతి )** గాలివీడు మండలంఅరవీడు గ్రామం కొత్తపల్లెలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలతో ఆయన మమేకమయ్యారు. ఆత్మీయ అనురాగాలతో ప్రజలను,కార్యకర్తలను పేరుపేరునా పలకరించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి నాయకుడు రెడ్డెప్ప రెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొంది విశ్రాంతి పొందుచున్న కొత్తపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి రైతు విభాగం నాయకుడు రెడ్డెప్ప రెడ్డి ని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్యపరిస్థితులనడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ పై ఉక్కుపాదం మోపిన బాపట్ల మున్సిపాలిటీ అధికారుల

### తనిఖీల్లో లక్షల విలువ చేసే ప్లాస్టిక్ పట్టివేత
### నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని విక్రయిస్తే చర్యలు
### ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజల్ గ్లాసులు స్వాధీనం
### దుకాణదారులకు జారిమానాలు విధింపు



**బాపట్ల జులై 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ బ్యాగుల వాడకంపై అంక్షలు ఉన్నప్పటికీ బాపట్ల జిల్లా కేంద్రంలో విక్రయాలు యథేచ్చగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సంద ర్భంగా దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల బ్యాగులు కుప్పలు కుప్పలుగా దొరికాయి. రోడ్ల పక్కన పండ్ల చిరు వ్యాపారుల వద్ద సైతం ప్లాస్టిక్ కవర్లు దొరికాయి. స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లను డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా డి ఈ ఎస్ ఎస్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ దుకాణదారులకు జారిమానా విధించారు. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లతోపాటు డిస్పోజల్ గ్లాసులను ప్రభుత్వ నిషేధించిందన్నారు. ఇ తనిఖీల్లో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 30న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అనంతపురం జిల్లాలో నిర్వహించే శోభాయాత్రకు తరలి రండి:

### గుర్రం సూర్యనారాయణ



**గుంతకల్లు:** భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా విపిఎన్ మాధవ్ ఎన్నికై మొదటిసారిగా అనంతపురం జిల్లాకు ఈనెల 30న వస్తున్న శుభ సందర్భంగా అనంతపురంలో జరిగే శోభాయాత్రలో గుంతకల్లు మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుర్రం సూర్యనారాయణ పిలుపునిచ్చారు.


## సిరిపురం తేజేశ్వర రావు ఆధ్వర్యంలో కార్గిల్ దివాస్..

### కార్గిల్ వీర సైనికులు ఘన నివాళులు.



**శ్రీకాకుళం జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్.** కార్గిల్ దివాస్ సందర్భంగా శ్రీకాకుళం కార్గిల్ మెమోరియల్ పార్క్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన శనివారం నాడు కార్గిల్ దివాస్ .కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలను విడిచిపెట్టిన కార్గిల్ వీర సైనికుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వారికి ఘనంగా శ్రీకాకుళం బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి,శ్రీకాకుళం బీజేపీ నాయకులు, కార్యకర్తలు....

# ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్లే స్కూల్ పై సమయపాలన పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని:




**గుంతకల్లు జూలై 26 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్లే స్కూల్ పై, సమయపాలన పాటించని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని వైయస్సార్ ఎస్ యు స్టేట్ ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు అక్షయ్ శనివారం ఎంఈఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి కొన్ని ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నడుపుతూవున్నారు.మరీ దారుణంగా కొత్తగా ప్లే స్కూల్ పేరుతో అనేక స్కూల్స్ పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్లే స్కూల్స్ యాజమాన్యులు విద్యార్థుల తల్లీదండ్రుల దగ్గర వేలాది రూపాయలను వసూలు చేస్తున్నారు.కాని సదరు అధికారులు వాటిన్న టికి చూసి చూడనట్టుగా వ్యవహరించడంచాల భాధాకరమైన విషయం. మరికొన్ని ప్రైవేట్ స్కూల్స్ ఒక భవనానికి పర్మిషన్ తీసుకొని రెండూ,మూడు భవనాలల్లో తరగతులు నడుపుతూ, విద్యార్థుల దగ్గర వేలాది రూపాయలు వసూలకు పాల్పడుతున్నారు.మరీ దారునమైన పరిస్తితి ఏమిటి ఎల్కేజీ, యూకేజీ,నర్సరీ తరగతులకే 15,000/-నుండి . 25,000/- రూపాయలు వసూలు చేస్తావున్నారు. ఇంత ఫీజులు ఏమిటని తల్లిదండ్రులు అడగగా మీ ఇష్టం వుంటే చదివించడి లేక పోతే లేదు అని యాజమాన్యాలు మాట్లాడే పరిస్తితి గుంతకల్లులో వుంది. అదే విధంగా ప్రభుత్వం ఒక సమయపాలన కేటాయిస్తే ప్రభుత్వ నిభందనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ వారు ఇష్టానుసారంగా స్పెషల్ క్లాస్ ల పేరుతో ఎక్కువ సమయం నడుపుతూ వేదిస్తున్నారు. వెంటనే ఇలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు తరపున తెలియజేస్తున్నామని, లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఎంఈఓ కు తెలియజేశారు. వైయస్సార్ ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ విద్యార్తి సంఘాల నాయకులు అనిల్ కుమార్, మ మణికంత, పవన్, గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలంగా ఉన్న స్కూలు భవనాల పై, టీచర్లు అప్రమత్తంగా ఉండాలి.

**హిరమండలం, జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్.** హిరమండలం.మండల కేంద్రం లో గల, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శిధిల వ్యవస్థలో ఉన్న, పాఠశాల భవనాలు, తరగతి గదులు పట్ల, టీచర్లందరూ అప్రమత్తంగా ఉండాలని, మండల విద్యాశాఖ అధికారి, కె. రాంబాబు ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం, పాత హిరమండలం 1. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తరగతి గదులు, ఆవరణంలో ఉన్న భవనాలను, తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ, ఈ పాఠశాలలో తూర్పు వైపు ఉన్న ,తరగతి గది ముందు, సిమెంటు షేడు, బాగా శిధిలమై ఉందని, దీనిని తక్షణమే తొలగించాలని, ఆయన ఆదేశించారు. అదేవిధంగా పడమట వైపు ఉన్న, మరో రెండు పురాతన తరగతి గదులు, శిథిల వ్యవస్థలో ఉన్నాయని, ఆయన గుర్తించి, ఈ పరిసరాల వైపు, విద్యార్థులు వెళ్లకుండా ఉండేందుకుగాను, ముళ్ళకంచెను ఏర్పాటు చేయాలని ,ఆయన ఆదేశించారు. అనంతరం పాత హిరమండలం2. పాఠశాలను ఆయన సందర్శించి, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల రోల్ ను, భోజనం చేస్తున్న విద్యార్థుల సంఖ్యను, భోజనం నాణ్యతను, ఆయన పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా, తల్లికి వందనం స్కీము, ఇంకా అందని విద్యార్థుల తల్లిదండ్రులు, సచివాలయంలో ఆన్లైన్ ద్వారా తక్షణమే ఫిర్యాదు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే విద్యార్థుల జి.పి.ఈ.పి స్టూడెంట్స్ కిడ్స్, అతంటికేషన్ వంటి పనులు కొన్ని పాఠశాలలో పెండింగ్ ఉన్నాయని వీటిని తక్షణమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన టీచర్ల మాడ్యూల్స్ వివరాలను, ప్రతి టీచర్ అప్లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. తరగతి గదిలో స్లో లెర్నర్స్, విద్యార్థులపై ,అక్కడ ఉపాధ్యాయులు, మరింత శ్రద్ధ వహించాలనిమరింత శ్రద్ధ వహించాలని, ఆయన ఆదేశించారు. ఆయనతో పాటు



సి.ఆర్.ఎం.టి, టీ. ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి పంచాయతీని , ప్రతి మండలాన్ని ఒక యూనిట్ గా తీసుకోవాలి..

### కేంద్ర బృంద సభ్యులను కోరిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద రావు..




**కొత్తూరు జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్..** కొత్తూరు మండలంలోని నేరడి పంచాయతీలో కేంద్ర బృందం పర్యటనలో వారితో కలసి లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకంలో కూలీల వేతనాలు బట్టి 40 శాతం మెటీరియల్ ,60 శాతం లేబర్ కంపోనెంట్ ఏ పంచాయతీకి, ఆ పంచాయతీ తీర్మానం చేసుకుని ఆ గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు వారే చేసుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలననీ కోరారు.రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం వలన పంచాయతీలకు,మండలాల అభివృద్ధికి నష్టం జరుగుతుందని అదే పంచాయతీలను, మండలాలను ఒక యూనిట్ గా తీసుకోవడం వలన పంచాయతీలకు, మండలాలకు మేలు జరుగుతుందని తద్వారా స్థానిక సంస్థలకు పెద్దపీట వేసినట్లు అవుతుందని తెలిపారు. ఈ విషయం పై కేంద్ర బృందం సభ్యులు సానుకూలంగా స్పందించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు తో పాటు కూటమి నాయకులు పడాల వెంకట క్రిష్ణ, బుడ్డ ఆదినారాయణ, భాస్కరరావు,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# గోదావరి జలాలు అందించేందుకు జలజీవన్ మిషన్ పనులకు శ్రీకారం





### పెనుగొండ మండలానికి గోదావరి నీళ్లు. మంత్రి అనగాని సత్యప్రసాద్.

**పోడూరు / పెనుగొండ, జులై 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పెనుగొండ మండలం వడలి గ్రామంలోరూ.198.42 కోట్ల వ్యయంతో జల్ జీవన్ మిషన్ పథకానికి భూమి పూజ కార్యక్రమంలో శనివారం ముఖ్యఅతిథిగా ఎపి రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పాల్గొన్నారు.మంత్రి అనగాని మాట్లాడుతూ, "జల్ జీవన్ మిషన్ ద్వారా వడలి గ్రామం నుండి చుట్టుపక్కల 14 గ్రామాలకు గోదావరి స్వచ్ఛ జలాలు సరఫరా చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం మద్యం పై చూపిన శ్రద్ధ ప్రజలకు త్రాగునీరు ఇవ్వడంలో చూపించలేదని అందుకే కేంద్రం ఇచ్చిన జలజీవన్ మిషన్ నిధులన్నీ వెనక్కి వెళ్లిపోయాయని మంత్రి సత్య ప్రసాద్ విమర్శలు చేశారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఎన్నికల్లో హామీల భాగంగా ఉచిత బస్ సర్వీసులు అమలు చేస్తున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను 95% పూర్తిచేసి ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతో పి ఫోర్ లక్ష్యమని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లిక్కర్ స్కాం లో సిట్ విచారణ ఎదుర్కొంటున్నారని అన్నారు. కక్షలు కక్షపూరిత పాలన సాగించిన వైసీపీ పాలకులు నీతులు వల్లిస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని విమర్శించారు. త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గత పాలకులు ప్రజా సమస్యలు చెబితే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టేవారని కానీ కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం గుంతలు కూడా పూడ్చలేకపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంతల పూడ్చడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టారని కితాబిచ్చారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ చెబుతున్నారని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, ఆచంట నియోజకవర్గ టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, మాజీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు,మండల టిడిపి అధ్యక్షులు గుత్తుల లోకేష్, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాడు సురేష్ బాబు, బోడపాటి దుర్గాప్రసాద్ అంగర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోనే శివాలయ పునఃనిర్మాణం ప్రారంభం



**బాపట్ల జూలై 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో పునఃనిర్మాణం జరగనున్న శివాలయాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం మరియు దాతల సహకారంతో గుడి పునఃనిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు.నిర్మాణ పనులు వేగంగా పూర్తి అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. భక్తులందరూ తమ తోచినంత విరాళాలను అందజేసి ఈ పవిత్ర కృషిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఆధ్వర్యంలో గులుమూరులో సుపరిపాలనలో తొలి అడుగు.



**హిరమండలం., జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్.** హిరమండలం. గులుమూరు లో శనివారం శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన బ్రోచేర్ల ను పంపిణీ చేస్తూ, ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హిరమండలం జెడ్పిటిసి బుచ్చిబాబు, మాజీ సర్పంచ్ అప్పలరాజు, రమేష్, గోవిందరావు, అప్పన్న, ముసలినాయుడుతో పాటు పలువురు నాయకులున్నారు.

## వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి



**గాలివీడు జులై 26(ప్రజా జ్యోతి)** గాలివీడు మండలం అరవీటి వాండ్లపల్లెకు చెందిన అరవీటి బయారెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి,మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హడ్డివాడ గిరిజన గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.



**మెలియాపుట్టి జూలై 26 ప్రజా జ్యోతి న్యూస్.** మెలియాపుట్టి మండలంలోని వెంకటాపురం పంచాయతీ కొండలపైన గిరిజన గ్రామమైన హడ్డివాడ నందు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గిరిజన గ్రామాల ప్రజల లో పాల్గొన్నారు, గత ఎన్నికల్లో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పే అబద్ధపు హామీలను వాగ్దానాలుగా ఇచ్చి నేటికి నెరవేర్చలేక చేతులెత్తేసిన పరిస్థితుల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని గిరిజన గ్రామాల్లో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అబద్ధపు హామీలు వారి అసమర్థ పాలన వివరించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి గుర్తు చేశారు. గిరిజనులు కూడా సంక్షేమ పథకాలు అంటూ ఏమి తాముకు అందలేదని, కూటమి పాలనలో మోసపోయామని ఆమె వద్ద వాపోయారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధిత గిరిజన దంపతులకు జనసేన ఆదరణ



**బాపట్ల జూలై 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిఇల్లు పూర్తిగా దగ్ధమైన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు జనసేన పార్టీ తరపున 16,000 వేల నగదు సహా నిత్యావసర సరుకులు అందజేశారు. జనసేన బాపట్ల నియోజకవర్గ నాయకులు విన్నకోట సురేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు మినీ గ్యాస్ సిలిండర్, స్టవ్, బియ్యం, దుస్తులు, వంట పాత్రలు సహా అవసరమైన వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ బాధితులను ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం జనసేన మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ, చిలకల సురేంద్ర, తిరుమల శెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, టీడీపీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అన్నవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు

**కాకినాడ జిల్లా జూలై 26 ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాదు నియోజవర్గం శంకవరం మండలం కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో వెలంపేట వీధిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ,సహకార,మార్కెటింగ్ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రి అచ్చెన్నాయుడుకి,ఎమ్మెల్యే సత్యప్రభకి స్థానిక కూటమి శ్రేణులు,మహిళలు ఘన స్వాగతం పలికారు.మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఇంటిఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలిసికున్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా టీడీపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, నియోజకవర్గ పరిశీలికులు మెట్ల రమణ బాబు, మీసాల రాజు, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ, సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్, కొమ్ముల కన్నబాబు, సోమరౌతు చంద్రమౌళి, లెక్కల రాము,మెరపల నర్సయ్య,



రాజాల చిట్టిబాబు,పలివెల సతీష్, బొమ్మిడి సత్యనారాయణ ,వీర్ల సూరిబాబు ఇళ్ల అప్పారావు,కీర్తి వెంకట సుభాష్, మంతెన వెంకటరమణ ,పంచాది వీరబాబు,నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లు ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జరిగిన కార్గిల్ విజయ దివాస్.

**పాలకొల్లు.ప్రజాజ్యోతి. (కొట్టి రామం) జూలై 26.** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో యన్ సి సి ,యన్ యస్ యస్ యూనిట్ 1, 2, రెడ్ రిబ్బన్ క్లబ్,ఫిజికల్ ఎడ్యుకేషన్, విభాగాలు, యువ భారత్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ దివాస్ ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత సుబేదార్ మేజర్ డి ఆంజినేయకుమార్ మాట్లాడుతూ సువిశాల భారత దేశాన్ని ఆక్రమించుకోవటానికి సరిహద్దు దేశాలు కవ్వింపుచర్యలకు పాల్పడుతున్నాయన్నారు. పాకిస్తాన్ భారత సుందర ప్రాంతమైన కాశ్మీర్ ను ఆక్రమించుకోవటానికి శత విధాల ప్రయత్నం చేస్తూ ఒక వైపు ఉగ్రవాదులను భారత్ లోకి చొరబడేటట్లు చేస్తున్నాయి. వారికి ఆయుధ సంపత్తి ,ఆర్థిక అవసరాలు తీరుస్తూ మరొక వైపు కాశ్మీర్ లోకి సాయుధ దళాలను మోహరింపజేస్తూ సరిహద్దు ప్రాంతాలను ఆక్రమించుకోవటానికి ప్రయత్నిస్తున్నదన్నారు. లడఖ్ ప్రాంతమైన కార్గిల్ ను ఆక్రమిచుకోవటానికి ప్రయత్నించినప్పుడు భారతీయ సైన్యం ధీటైన సమాధానంతో బదులిచ్చి మన భూభాగాన్ని మనం కాపాడుకోవటమే గాకుండా పాకిస్తాన్ ని ముచ్చెమటలు పట్టించాయన్నారు.మన సాయుధ బలాలు సాధించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ దివాస్ ను జరుపుతున్నామన్నారు.నేటి యువత అటువంటి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని సాయుధ బలగాలలో ఎక్కువగా చేరాలన్నారు. నేడు మిలటరీ లో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యుద్ధ వ్యూహాలు రూపొందుతున్నాయని కాబట్టి విద్యార్థులు అందుకు అనుగుణమైన కోర్సులు చేసి మిలటరీలో జాయిన్ కావాలన్నారు. యువత ఎంతమంది చేరితే భారత సైన్యం అంత పటిష్టంగా ఉంటుందని అయన పేర్కొన్నారు. ఈ



కార్యక్రమాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ,యన్ యస్ యస్ 1, 2 ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యం రామకృష్ణ, వి విజయలక్ష్మి, తెలుగు విభాగాధిపతి బూసి వెంకటస్వామి, అధ్యాపకులు శివకృష్ణ ,మన్మథరావు, ఆశాజ్యోతి ,దుర్గేశ్వరి ,మహేష్ ,బి రామలక్ష్మి,వి శిరీష,కె పార్థసారథి ,యం శిరీష ,మేర యువ భారత్ యూత్ వాలంటీర్ కోసూరి రాజేష్ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆచంటలో సుపరిపాలనకు తోలి అడుగు ప్రచారం.

ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసిన మంత్రి సత్య ప్రసాద్.

**పోదూరు / ఆచంట, జులై 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సుపరిపాలనతోలి అడుగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి వెల్లడించారు శనివారం సాయంత్రంఆచంట , ఆచంట వేమవరం గ్రామాల్లో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, జిల్లా టిడిపి అధ్యక్షులు మంతెన రామరాజు పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ఏం లబ్ధి చేకూరింది అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంపై మీ అభిప్రాయం ఏమిటని మంత్రి సత్య ప్రసాద్ అడగగా ప్రభుత్వం పనితీరు బాగుందని కితాబిచ్చారు.



చంద్రబాబు ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని మంచి పాలన సాగించేందుకు మీరు ఆశీర్వదించాలని అన్నారు. పితాని సత్యనారాయణ అభివృద్ధి ప్రధానంగా పనిచేస్తారని మంత్రి సత్య ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, నియోజవర్గ టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, జడ్పీటీసీ



ఉప్పలపాటి సురేష్ బాబు, బోడపాటి దుర్గాప్రసాద్, గొడవర్తి శ్రీరాములు, డిస్ట్రిబ్యూటరీ సంఘం చైర్మన్ తమ్మినేడి ప్రసాద్, బీరా నరసింహమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు చిలుకూరి సీతారాం, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కోళ్ల సత్యనారాయణ, యూనిట్,బూత్ ఇన్చార్జీలు,గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యమెందుకు ?

-డిఈఓ కార్యాలయం వద్ద ధర్నాలో యుటిఎఫ్ నిలదీత.

**బద్వేల్ జూలై 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యమెందుకని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. శనివారం సాయంత్రం కడపలోని డీఈఓ కార్యాలయం వద్ద బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడాన్ని వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ మాసంలో విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ పొందిన ఉపాధ్యాయులలో చాలామందికి జీతాలు చెల్లించ లేదన్నారు. రెండు మాసాలుగా జీతాలు లేక బదిలీ పొందిన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్యాడర్ స్ట్రెంత్ సమస్యను పరిష్కరించి జీతాలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25వేల మంది, జిల్లావ్యాప్తంగా 2 వేల మంది ఉపాధ్యాయులు జీతాల చెల్లింపులకు నోచుకోక తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారన్నారు. బదిలీలు పూర్తయి 45 రోజులు దాటినా ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థిక శాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడీల సమస్యను పరిష్కరించకపోవడం దారుణమన్నారు. బదిలీలపై కొత్త ప్రాంతానికి వెళ్ళిన ఉపాధ్యాయులు జీతభత్యాలు లేకపోతే ఎలా బ్రతకాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. రీ అపోర్షన్మెంట్, రేషనలైజేషన్ చేపట్టిన ప్రభుత్వం వాటికి అనుగుణంగా క్యాడర్ స్ట్రెంత్ ను రూపొందించి, పొజిషన్ ఐడీల సమస్యను పరిష్కరించడానికి రెండు నెలల సమయం అవసరమా ! అని వారు నిలదీశారు. బదిలీలు నిర్వహించి రెండు నెలలు కావస్తున్నా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది ఉపాధ్యాయులు బదిలీ పొంది రిలీవింగ్ కు నోచుకోలేదన్నారు. ప్రతిష్టాత్మకంగా



మోడల్ స్కూల్స్ ను ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులను నియమిస్తామని ప్రకటించినప్పటికీ, బదిలీలు పొంది రిలీవింగ్ పొందకపోవడం వల్ల కొన్ని పాఠశాలలో ఇద్దరు ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. దీంతోపాటు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకంటే బోధనేతర కార్యక్రమాల్లోనే ఎక్కువగా భాగస్వాములను చేస్తున్నదని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, లీడర్షిప్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయబోమంటూనే రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం బోధనేతర కార్యక్రమాలలోనే భాగస్వాములను చేస్తున్నదన్నారు. విద్యా కిట్లు అప్లోడ్ చేయడంతో పాటు నిరంతరం వివిధ యాప్ లలో విద్యార్థుల, పాఠశాల సమాచారాన్ని అప్లోడ్ చేయవలసి వస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పాఠశాలలను మూసివేసే కుట్రలో భాగంగానే ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నట్లు భావించాల్సి వస్తున్నదన్నారు. యాప్ ల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులలో నెలకొని ఉన్న ఆందోళనను గుర్తించి, తక్షణం ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడాన్ని మానుకొని బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తక్షణం క్యాడర్ స్ట్రెంత్ సమస్యను పరిష్కరించి, బదిలీ పొందిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలను క్రియేట్ చేసి తక్షణం జీతాల చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, అవసరమైన చోట్ల విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొని మద్దతు తెలియజేశారు. జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగన్న, లింగారెడ్డి, రామకేశవ సుబ్బారెడ్డి, బత్తుల చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, సూర్యకుమార్ పోతురాజు చంద్రశేఖర్, శ్రీకాంత్, శివశంకర్ అనిల్ కుమార్ మస్తానయ్య, బాబు నాయక్, సూర్య కుమార్, రంగనాయకులు, శేషగిరిరావు, లక్ష్మీనారాయణ నాగన్న, చెన్నయ్య, ప్రకాష్ బాబు, అబ్దుల్ ఘని కరీముల్లా, హిఫాజతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కింతలి లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పొందూరు మండలం కింతలి గ్రామంలో బూత్ 143,144 లలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గణపతి నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో కూటమి అందించిన అభివృద్ధి , సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారు. పెంచిన ఫించన్లు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ అశిరి నాయుడు ,టీడిపి నాయకులు లోకనాధం , నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం అభివృద్ధి

:రమేష్ రాజు, రవి రాజు

పోదూరులో సుపరిపాలెంలో తొలి అడుగు కార్యక్రమం

ఇంటింటి ప్రచారంలో కరపత్రాలు పంపిణీ

కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధిపై ప్రజలు హర్షం



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోదూరు, జూలై- 26 :** కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ రుద్రరాజు రమేష్ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రుద్రరాజు రవిరాజు అన్నారు. శనివారం పోదూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఆరా తీశారు. లబ్ధిదారులు ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ ఫలాలను పొందుతున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రుద్రరాజు రవిరాజు, రుద్రరాజు రమేష్ రాజు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు బొంతు కాశీ విశ్వనాథ్, గ్రామ ప్రధాన కార్యదర్శి కుసుమే శ్రీకాంత్, గ్రామ ఉపాధ్యక్షులు రుద్రరాజు రామలింగ రంగరాజు, 148వ బూత్ కన్వీనర్ రుద్రరాజు భాను ప్రసాద్రాజు, కో కన్వీనర్ అల్లూరి శ్రీనివాసరాజు, 154వ బూత్ రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

## వివాహ వేడుకలలో శ్రీకాంత్ రెడ్డి



**సంబేపల్లి జూలై 26 ( ప్రజా జ్యోతి)** సంబేపల్లె మండలం రెడ్డివారిపల్లె గ్రామం ఎగువరాజువారిపల్లె కు చెందిన రాంబాబు నాయుడు కుమారుని వివాహ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామి రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు వివి ప్రతాప్ రెడ్డి, వాసుదేవ రెడ్డి , ఉపసర్పంచ్ ఇమామ్ , చికెన్ మహబూబ్ బాష,రామ్ నాద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏ పి రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్ ఎస్ ఎం ఫాజిల్.





**పోదూరు, జులై 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఇంటికి రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సందర్శించారు.ఆయనను పితాని ఘనంగా పూలమాలలతో స్వాగతించారు. ఈసందర్భంలో మంత్రి రాకతో పోదూరు మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను శనివారం పితాని ఇంటివద్ద మంత్రి ని మర్యాద పూర్వకంగాకలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా కార్గిల్ విజయ దివాస్ వేడుక.





**పోడూరు,జులై 26, ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** స్థానిక అద్దేపల్లి సత్యనారా యణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు నందు యన్ సి సి ,యన్ యస్ యస్ యూనిట్ రెడ్ రిబ్బన్ క్లబ్,ఫిజికల్ ఎడ్యుకేషన్, విభాగాలు మేర యువ భారత్ యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ దివాస్ వేడుక ను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబేదార్ మేజర్ డి ఆంజినేయకుమార్ పాల్గొని మాట్లాడుతూ సువిశాల భారత దేశాన్ని ఆక్రమించుకోవటానికి సరిహద్దు దేశాలు కవ్వింపుచర్యలకు పాల్పడుతున్నాయన్నారు. ముఖ్యంగా పాకిస్తాన్ భారత సుందర ప్రాంతమైన కాశ్మీర్ ను ఆక్రమించుకోవటానికి శత విధాల ప్రయత్నం చేస్తూ ఒక వైపు ఉగ్రవాదులను భారత్ లోకి చొరబడేటట్లు చేస్తూ వారికి ఆయుధ సంపత్తి ,ఆర్థిక అవసరాలు తీరుస్తూ మరొక వైపు కాశ్మీర్ లోకి సాయుధ దళాలను మోహరింపజేస్తూ సరిహద్దు ప్రాంతాలను ఆక్రమించుకోవటానికి ప్రయత్నిస్తుందని ఆ క్రమంలో లో లడఖ్ ప్రాంతమైన కార్గిల్ ను ఆక్రమిచుకోవటానికి ప్రయత్నించినప్పుడు భారతీయ సైన్యం ధీటైన సమాధానంతో బదులిచ్చింది అన్నారు. మన భూభాగాన్ని మనం కాపాడుకోవటమే గాక పాకిస్తాన్ ని ముచ్చెమటలు పట్టే విధంగా మన సాయుధ బలాలు ప్రదర్శించిన విజయానికి గుర్తుగా కార్గిల్ విజయ దివాస్ ను జరుపుకోవటం జరిగిందన్నారు.నేటి యువత అటువంటి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మిలట్రీ లో ఎక్కువగా చేరాలన్నారు.నేడు మిలటరీ లో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యుద్ధ వ్యూహాలు రూపొందుతున్నాయన్నారు. కాబట్టి విద్యార్థులు అందుకు అనుగుణమైన కోర్సులు చేసి మిలటరీలో జాయిన్ కావాలన్నారు.యువత ఎంతమంది చేరితే భారత సైన్యం అంత పటిష్టంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ,యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా యం రామకృష్ణ, డాక్టర్ వి విజయలక్ష్మి,తెలుగు విభాగాధిపతి డాక్టర్ బూసి వెంకటస్వామి, అధ్యాపకులు శివకృష్ణ ,మన్మధరావు ,ఆశాజ్యోతి,దుర్గేశ్వరి ,మహేష్ ,బి రామలక్ష్మి,వి శిరీష,కె పార్థసారథి ,యం శిరీష ,మేర యువ భారత్ యూత్ వాలంటీర్ కోసూరి రాజేష్ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలన లో తొలి అడుగు.. ఒక బృహత్తర కార్యక్రమం

- అభివృద్ధి ,సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి పాలన
- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు వర్తింపు
- టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్

**ఆమదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్:** గ్రామాలలో ప్రజల యొక్క సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటి పరిష్కారానికి కృషి చేయడానికి, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించడానికి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ఎంత గానో తోడ్పడుతుందని టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిదవ వార్డులో సుపరిపాలన పై తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని ,చేపట్టిన అభివృద్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న పలు జనరంజిక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు..ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లోనూ ప్రగతి పథంలో పరుగులు తీసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు..రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమపాలలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేసి మూడు ముక్కలు ఆడితే నేడు కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి రాజధానిని అందించే దిశగా చర్యలు చేపడుతుందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కసారిగా పెంచిన ఫించన్ ను అధికారం లోకి రాగానే అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 9 వ,10 వ 11 వ వార్డు నాయకులు కార్యకర్తలు బరాటం వైకుంఠ అన్నెపు కృష్ణ కాంత్ కుంచు రాము రమణ రీసుచిరంజీవి గోపి తదితరులు పాల్గొన్నారు.



# బొప్పాయిరైతులను నడ్డి విరిస్తున్న దళారులపై వెంటనే ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి

లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు చేస్తామని అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు





**అన్నమయ్య జిల్లా జూలై 26(ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోరైతు సంఘం రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జయరామయ్య ఆధ్వర్యంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి బొప్పాయి తోటలను పరిశీలన చేసి రైతులతో ముఖాముఖి మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమానికిభరత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానిగి పెంట ఆదినారాయణ హాజరుకావడం జరిగినదిఈ సందర్భంగా రైతు సంఘం అన్నమయ్య జిల్లాప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో దళారుల వల్ల బొప్పాయి. రైతులు భారీగా నష్టపోతున్నారు అని అన్నారు బొప్పాయి రైతులకు ఒక్కటన్ను రూ.16 వేలు ఉన్న ధరను ఒక్కసారిగా 12 వేలకు తగ్గించేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాపారులు, ఇక్కడి దళారులు కుమ్మక్కై టన్నుకు రూ.4 వేలు తగ్గించేశారు దీనివలన రైతులు భారీగా నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికే రైతులకు మామిడి కాయలు ధరల లేక. అరటికాయలు ధరల లేక వర్షాలు లేక ఇప్పటికే రైతులు అప్పులపాలైఆత్మహత్యలకు కూడా సిద్ధపడుతున్న సందర్భంలో ఈ బొప్పాయి వ్యాపారస్తులు రైతులకు బొప్పాయి రేట్లు ను తగ్గించడం వలన మళ్ళీ రైతులు ఆత్మహత్యలే తప్ప వేరే మార్గం లేదని అన్నారు.బొప్పాయి తోటలో రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో సుమారు 25 వేల ఎకరాల్లో బొప్పాయి పంట సాగైంది అన్నారు.ఇప్పుడు టన్ను ధర రూ.10 వేల వరకు పలికింది. ధర ఇంకా పెరిగి రూ.20 వేల వరకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఒక్కసారిగా రూ.12 వేటకు తగ్గిపోయింది అన్నారు వ్యాపారులు, దళారులు ఢిల్లీ నుంచి ఇక్కడికి తరలివచ్చారు. వీరందరూ కుమ్మకై టన్నుకు 4 వేల రూపాయలు రేటు తగ్గించేశారు. ధరలు మరింత తగ్గే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రోజూ 30 లారీల దిగుబడి వస్తుండగా రానున్న రోజుల్లో రోజుకు 150 లారీల నుంచి 200 లారీల వరకు దిగుబడి అయ్యే అవకాశం ఉంది. అక్టోబరు నెలాఖరు వరకు మూడు నెలల పాటు బొప్పాయి కాయలు దిగుబడి అవుతూనే ఉంటాయి అని అన్నారు.జాతీయ మార్కెట్లో రాజంపేట, రైల్వేకోడూరు. నుంచి పంపిన బొప్పాయికి మంచి డిమాండ్ ఉం టుంది. ప్రతి ఎకరాకు 20టన్నులు తక్కువ కాకుం డా దిగుబడి వస్తాయి ఎకరాకు 70వేల వరకు ఖర్చు అవుతుంది. టన్ను రూ.10 వేలు పలికినా 20 టన్నులకు రెండు లక్షల రూపాయలు వరకు గిట్టు బాటు లభిస్తుంది. ఖర్చులు పోను 150 లక్షల నుం బి 2 లక్షల వరకు ఆదాయం వస్తుంది అని ఎన్నో అసలు పట్టికనున్న రైతులు ఈరోజు దళారులు వలన కష్ట పరిస్థితుల్లో రైతులు ఉన్నారని అన్నారు.ధరల నియంత్రణపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని రాజంపేట, కోడూరు ప్రాంతాల్లో ఉద్యానవన పంట లు ప్రధానమైనవి. మామిడి కాయలు కిలో ఒక్క రూపాయి కూడా అమ్మకపో వడంతో పెట్టుబడి కూడా రాలేదు అరటి ధర బాగా ఉన్న పరిస్థితుల్లో దళారులు ప్రవేశించారు. ధరలు పెరగకుండా చేశారు. ఇదే స్థితిలో బొప్పాయి పంటకు కూడా ధరలు లేకుండా చేస్తున్నారు పండిన పంటను నిల్వ చేసుకునే కోల్ట్ స్టోరేజిలు లేవు పంట కాపుకు వస్తే కోయక తప్పదు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా ధరల నియంత్రణ చేయాలి అని అన్నారుదళారులు, వ్యాపారులు కుమ్మక్కు కావడం వల్ల ఒక్కసారిగా ధరలు తగ్గించారు అందువలన ప్రభుత్వం వెంటనే దళారులపై చర్యలు తీసుకుని బొప్పాయి దరలు తగ్గకుండా రైతులకు అన్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెనగలూరు మండల సహాయ కార్యదర్శి .లక్ష్మీనారాయణ. శంకరయ్య రైతులు పాల్గొన్నారు

# బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలి

కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లతో సమీక్షా సమావేశంలో దిశానిర్దేశం చేసిన జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం. వెంకటాద్రి గారు



**ం2రాయచోటి జులై 26(ప్రజా జ్యోతి)** సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపర్చి బాధితులకు న్యాయం జరిగేలా, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని జిల్లా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి గారు కోర్ట్ మానిటరింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. శనివారం స్థానిక పోలీసు సమావేశ మందిరంలో జిల్లాలోని కోర్టు మానిటరింగ్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్టు కానిస్టేబుళ్ల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉన్నతాధికారులకు నివేదించాలని ఆదేశించారు. అన్ని ట్రయల్ కేసుల్లో సత్వర, సక్రమ విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోర్టులలో ఛార్జ్ షీట్ ఫైల్ చేసిన అనంతరం కోర్ట్ ద్వారా సంబంధిత కేసులలో సి.సి నెంబర్లను తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ సమన్లు జారీ అయ్యేలా, వారెంట్లు అమలు జరిగేలా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతనంగా అమలులోకొచ్చిన బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కొత్త చట్టం మేరకు కోర్టు ప్రొసీడింగ్స్ జరిగేలా చూడాలని ఆయన ఆదేశించారు. ప్రతి కోర్టు కానిస్టేబుల్ విధిగా తన పోలీస్ స్టేషన్ కు సంబంధించి కోర్టులో హాజరవుతున్న ప్రతి కేసు గురించి అవగాహన పెంచుకుని సరైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు. కోర్టు ట్రయల్ సందర్భంలో సంబంధిత స్టేషన్ హౌస్ అధికారి కూడా సమర్ధవంతంగా కేసు విచారణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో కోర్టు మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ జి. ఆదినారాయణ రెడ్డి, ఎస్ఐ రవికుమార్. కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం



**రాయచోటి జూలై 26 (ప్రజా జ్యోతి)** ప్రతి అడుగు ప్రగతి కొరకు. ప్రతి పథకం పేదల అభ్యున్నతి కొరకు– టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి సూచనల మేరకు మాధవరం గ్రామం జురుకువండ్ల పల్లి, చెరువులో పల్లి, తుమ్మల గింజల పల్లిలో రాజంపేట పార్లమెంట్ ఐటిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి కసినేని మహేంద్ర నాయుడు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు శివ ప్రసాద్ నాయుడు, జోరుకు విశ్వనాథ నాయుడు,తెలుగుదేశం పార్టీ గ్రామకార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందివ్వడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు



**రాజంపేట జూలై 26(ప్రజా జ్యోతి)** నేడు శనివారం రాజంపేట పట్టణం గాంధీనగర్ 6 వ వార్డు నందు ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు గారు. అనంతరం ఆయన గాంధీ నగర్ ఆరో వార్డు నందు ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పాలన గురించి అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంకా నాలుగు సంవత్సరాల కాలంలో మరెన్నో సంక్షేమ పథకాలు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు ప్రవేశపడతారని వారికి వివరించడం జరిగినది. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో గాంధీ నగర్ లో ఆరో వార్డు నందు 12 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్లను ప్రారంభించడం జరిగినది. ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తెలియజేస్తే మేము వెంటనే పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ గుణకళ్ళ బుజ్జమ్మ,, గుణకళ్ళ చిన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు గంప శివ, సుబ్రహ్మణ్యం నాయుడు కేశవ, టైగర్ హుస్సేన్, కిషోర్ కుమార్, నాగ ముని ఆచారి, వినోద్, శంకరయ్య, పిచ్చయ్య నాయుడు, కిషోర్, తేజ, రత్నం నాయుడు, టిడిపి యువ నాయకులు పాండురాజు, పరశురాం నాయుడు, తేజల ఆనంద్, నాగేంద్ర, పలువురు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## సవరించిన రెవెన్యూ మ్యాన్యువళ్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి జులై 26 (ప్రజా జ్యోతి)** రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సవరించిన రెవెన్యూ మ్యాన్యువల్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మరియు మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ లతో కలిసి ఆవిష్కరించారుసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సవరించబడిన 14 రెవెన్యూ మ్యాన్యువల్ లు (అసైన్మెంట్ భూములు, చుక్కల భూములు, పెన్షన్ రూల్స్ తదితర అంశాలు) సిబ్బందికి అందుబాటులో ఉన్నాయని వీటిని రెవెన్యూ శాఖ అధికారులు మరియు సిబ్బంది పరిపాలనలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ శ్రీనివాస్, అన్నమయ్య జిల్లాలోని తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు



**రాజంపేట జూలై 26 (ప్రజా జ్యోతి)** రాజంపేట పట్టణం మునిసిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు నందు గాంధీ నగర్ లో 12 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ శనివారం రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు చేశారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజంపేట నియోజకవర్గంలో మున్సిపాలిటీ మరియు ఆరు మండలాల అభివృద్ధికి సిమెంట్ రోడ్లు తాగునీరు ఇండ్లు మాలిక వసతులు కల్పించడం జరిగినది. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని కానీ మేము వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగినది.

# వినయవిధేయ రేవంత్



**హైదరాబాద్ :** బాస్ ఈస్ ఆల్వేస్ కరెక్ట్" అనే విధానం ఎవరు అవలంభిస్తారో వారికి ఏ రంగంలోనూ ఎదురుండదు అనేది నిత్య సత్యం. ముఖ్యంగా ఎదిగే నాయకులకు ఉండాల్సిన ప్రధాన లక్షణం అధినేతకు విధేయులుగా ఉండడం. అప్పుడే ఆ రంగంలో మనుగడ సాధ్యమవుతుంది. అయితే అధినేత పట్ల విధేయత చాటుకునేందుకు సమయం సందర్భం ఉండాలి. ఆ సమయం వచ్చినప్పుడు ఏ స్థాయిలో మీ విధేయత చాటుతారో ఆ స్థాయిలో మీకు అంతర్గతంగా, బహిరంగంగా మద్దతు ఉంటుందనే రహస్యం తెలిసిన నాయకుడు రేవంత్ రెడ్డి. అధినేతకు విధేయత గా ఉండడం రేవంత్ రెడ్డికి అనుభవపూర్వకంగా వచ్చిన ఉన్నతమైన లక్షణం.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ఊహాగానాలకు ఒకే స్టెప్పుతో చెక్ పెట్టేశాడు. అధిష్టానం రేవంత్ విషయంలో అసంతృప్తితో ఉన్నారు, ముఖ్యమంత్రిని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఆయన డిల్లీ వెళితే వారి అధినాయకత్వం అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు అని మీడియాలో వ్యతిరేక పార్టీ నాయకుల వ్యాఖ్యలను తిప్పికొట్టారు.అన్నిటికీ ఏకైక పరిష్కారం హైకమాండ్. వారితో ఏవిధంగా వ్యవహరించాలో ముఖ్యమంత్రికి తెలిసినంతగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కూడా తెలియదని డిల్లీలో జరిగిన కుల గణన పై ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన వ్యవహరించిన తీరును చూస్తే అర్థమవుతుంది. ముఖ్యమంత్రిగా హుందాను ఒకవైపు ప్రదర్శిస్తూనే, మరోవైపు అధినాయకత్వంపై తనకున్న అభిమానాన్ని ఎలాంటి భేషజాలు లేకుండా వేదికపైన ప్రదర్శించడం కనిపించింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ రాసిన లేఖను చూపిస్తూ ఆ లేఖ తనకు ఒక నోబెల్ బహుమతిగా, ఒక ఆస్కార్ అవార్డుగా భావిస్తున్నట్లు ప్రకటించారు. ఆ మాటలకు వేదిక కింద ఉన్న రాహుల్, ప్రియాంకలను ఇంప్రెస్ చేశాయనడంలో సందేహం లేదు. వారు ఆయన మాటలకు స్పందిస్తూ చిరునవ్వులు చిందిస్తూ, కారచాలనం చేసి మరీ అభినందించడం చూశాం.నాయకుడిగా ఎదగాలంటే చేయాలంటే, అధినాయకుడి ఎపుడూ కార్యకర్తగా మెలగాలి. లేకుంటే రాజకీయ భవిష్యత్తు అగమ్య గోచరమౌతుందని అందరు తీసుకోవాల్సిన సత్యం. అలాగే అధినాయకత్వానికి తాను అత్యంత సన్నిహితుడనని, ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా, నష్టపోయేది మీరేనని కూడా ఎగిరెగిరి పడుతున్న సీనియర్ నాయకులకు ఈ విధంగా ఒక సందేశం ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఏది ఏమైనా రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా హైకమాండ్ ఆశీస్సులు ఉన్నంతవరకు ఏది జరగదు అనే విషయం తేటతెల్లమైంది.

# తెలంగాణకు భారీగా పెట్టుబడులు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఈ కలను నిజం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి, పట్టుదలతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్ హిటెక్స్ సెంటర్‌లో ప్రారంభమైన ఇన్వెస్టోపియా గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి దిశగా జరుగుతున్న పరిణామాలను వివరించారు. యూఏఈ పారిశ్రామికవేత్తలు తెలంగాణతో భాగస్వామ్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "తెలంగాణ భౌగోళికంగా చిన్నదైనా, లక్ష్యాలు మాత్రం గొప్పవే. తక్కువ కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా అభివృద్ధి సాధించింది. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వృద్ధి 8.2%గా నమోదైంది. ఇది దేశ సగటు వృద్ధి రేటు 7.6% కంటే ఎక్కువ. రాష్ట్రం జాతీయలో 5% కంటే ఎక్కువ వాటా అందిస్తోంది. ఈ గణాంకాలు తెలంగాణ వేగవంతమైన అభివృద్ధి దిశగా వెళ్తోందని స్పష్టంగా చూపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశ్రమల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, జోన్లు, నెట్-జీరో పార్కులు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, ప్రాంతీయ రింగ్ రోడ్ మరియు మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టులు పరిశ్రమలకు మరింత ఊపు ఇస్తున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలు అయితే తెలంగాణ పెట్టుబడిదారులకు ప్రధాన కేంద్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణను భవిష్యత్తులో గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడానికి 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ కీలకం కానుంది. ఫిన్‌టెక్, క్లైమేట్ టెక్, స్మార్ట్ మొబిలిటీ ఇన్నోవేషన్స్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి జరుగుతోంది. ఏఐ ల్యాబ్స్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, ఏరోస్పేస్ క్లస్టర్లు.. ఇవన్నీ రాష్ట్రాన్ని టెక్నాలజీ కేంద్రంగా నిలుపుతున్నాయి. గత 18 నెలల్లోనే తెలంగాణలో రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం రాష్ట్ర పరిశ్రమల శక్తిని సూచిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సర్వీసులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు ఈ వృద్ధిలో కీలకపాత్ర పోషించాయి. లూలూ గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి ప్రముఖ యూఏఈ కంపెనీలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం రేవంత్ రెడ్డి విజన్‌ను మరింత బలపరుస్తోంది. ఈ ఇన్వెస్టోపియా సమ్మిట్ అనేది పాత స్నేహితుల పునర్మిళకలాంటిది. యూఏఈలా తెలంగాణ కూడా సమయాన్ని, నమ్మకాన్ని, మార్పును విలువైనవిగా భావిస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సమ్మిట్‌లో యూఏఈ ఎకానమీ టూరిజం మంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మార్రీ, తెలంగాణ ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శశాంక్, యూఏఈ మినిస్ట్రీ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండర్ సెక్రటరీ మొహమ్మద్ అల్ వాహైబి, యూఏఈ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ వాలీద్ హారెబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా అఖా జీన్ ఫారెస్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ అభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ప్రతి పౌరుడు గర్వపడే విధంగా రాష్ట్రం ఎదుగుతూ ఉండటం ఆనందకర విషయం. రాబోయే సంవత్సరాల్లో పెట్టుబడులు, ఎగుమతులు, సాంకేతికత, మౌలిక సదుపాయాల కలయికతో తెలంగాణను ఒక బ్రాండ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉందని మంత్రి స్పష్టంగా చెబుతున్నారు

# ఫ్యూచర్ శంషాబాద్




**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చుట్టుముట్టిన గ్రామాలు, పట్టణాల్లో భూముల ధరలు ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగినట్లు తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కరోనా తర్వాతి కాలంలో ? అంటే 2021 నుంచి 2025 మధ్య ? ఈ పెరుగుదల మరింత వేగంగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయి. విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల పరిధిలో డిమాండ్ కొనసాగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.విమానాశ్రయం అభివృద్ధికి ముందు, శంషాబాద్ పరిధిలో భూముల రేట్లు చాలా తక్కువగా ఉండేవి. 1990ల చివరలో చదరపు గజం ధర రూ.500లోపే ఉండేదని అప్పటి రియల్ ఎస్టేట్ డీలర్లు చెబుతున్నారు. కానీ ఇప్పుడీ ప్రాంతం పూర్తిగా మారు రూపం దాల్చింది. శంషాబాద్, బుద్వేల్, సాతంరాయి, మామిడిపల్లి, తుక్కుగూడ వంటి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాజెక్టులు భారీగా నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ విమానాశ్రయానికి 25-50 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయిరియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్యార్డ్స్ ప్రకారం, గత ఐదేళ్లలో విమానాశ్రయం సమీప భూగర్భాలు సగటున 74 శాతం ధరల పెరుగుదలను చవిచూశాయి. అపార్ట్‌మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.6,000 నుంచి రూ.8,000 మధ్యగా ఉండగా, ఇతర ప్రముఖ ప్రాంతాల్లో అదే చదరపు అడుగు ధర రూ.9,000 నుంచి రూ.11,000 వరకు ఉంది. స్థలాల విషయంలో చూస్తే, విమానాశ్రయం సమీపంలో చదరపు గజం ధరలు రూ.55,000 నుంచి రూ.60,000 మధ్య ఉన్నాయి. అదే సమయంలో ఇతర నగర ప్రాంతాల్లో ఇవే రేట్లు రూ.75,000 నుంచి రూ.80,000 వరకు వెళుతున్నాయి.వాస్తవానికి ఇప్పటివరకు శంషాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి ఆశించిన స్థాయికి చేరలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీవో 111 పరిమితులు, పరిశ్రమలు లేకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, గత నాలుగైదేళ్లుగా దక్షిణ హైదరాబాద్ వైపు అభివృద్ధి బాగా ఊపందుకుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఎకరం స్థలానికి రూ.4 కోట్లు పలుకుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం రూ.5,000 నుంచి రూ.10,000 మధ్యలో దొరికే అవకాశముంది. విల్లాల ధరలు రూ.కోటికి పైగానే ఉంటున్నాయి.ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా శంషాబాద్, తుక్కుగూడ, మహేశ్వరం ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. నాగోల్ నుంచి ఆరంఘర్ మీదుగా విమానాశ్రయం వరకు మెట్రో రైలు విస్తరణ (లైన్ 2ఏ) ప్రతిపాదించబడింది. రాజేంద్రనగర్‌లో కొత్త హైకోర్టు భవనం నిర్మాణం జరుగుతోంది. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరగనుంది, ఇది విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ యోచనలో ఉంది. మహేశ్వరం పారిశ్రామిక హబ్‌గా మారుతోంది. ఇటీవల ఓ జ్యువెలరీ తయారీ యూనిట్‌కు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది.పలు బడా నిర్మాణ సంస్థలు రిటైర్మెంట్ హోమ్స్, టౌన్షిప్‌లు నిర్మించేందుకు భూముల సేకరణ చేపట్టాయి. ఇప్పటికే పలు విద్యాసంస్థలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ప్రాంతీయ వలయ రహదారి పూర్తయ్యే దశలో ఉండటంతో, శంషాబాద్ పరిధి రాబోయే కాలంలో భారీగా అభివృద్ధి చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## గ్రామ అభివృద్ధి కోసం గ్రామ కమిటీ లు ఏర్పాటు




**చిన్నమండెం జూలై 26 (ప్రజా జ్యోతి)** ఈ రోజు చిన్నమండెం మండలం లో మన గౌరవ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాలు మేరకు కలిబండ గ్రామం,బోనమాల గ్రామం నందు ఈ రోజు గ్రామ సమస్యలు తెలుసుకొని గ్రామం లో కమిటీలు గ్రామం లోని అందరి గ్రామ నాయకులు సమక్షంలో గ్రామ కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామం లోని టీడీపీ గ్రామ పెద్దలు,మరియు మండల నాయకులు మూగిరెడ్డెప్ప, రాజు మండిపల్లి పెద్దిరెడ్డి మరియు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు...

## ఆగస్టు 4 న శ్రీ రామ దూత అభయ హస్త ఆంజనేయస్వామి పునః ప్రతిష్ట



**రామాపురం ప్రజా జ్యోతి జూలై 26** రామాపురం మండలం సుద్దమల గ్రామం ఓబుల్ రెడ్డి గారి పల్లెలో ఆగస్టు 4న శ్రీ రామదూత అభయాంజనేయ స్వామి ధ్వజ విగ్నేశ్వర వల్లి దేవసేవ సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి నాగులు విగ్రహాల ప్రతిష్ట జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యుడైన శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ విగ్రహ ప్రతిష్ట రెండవ తేదీ నుండి ప్రారంభమై మూడు రోజులపాటు జరుగుతుందని ఆయన చెప్పారు రెండో తేదీన మహాగణపతి పూజ పుణ్యహవాచనము పంచగవ్య సాధన మాతృక పూజ రక్షాబంధనము అంకురార్పణ నవగ్రహ కలశ పూజలు మహా యాగము మహా హారతి ఉంటుందని మూడో తేదీన కాలసర్ప పూజ అభిషేకము శాంతి పూజలో జపాలు సాయంత్రం ప్రభాత పూజ దానేది పుష్పాది శైయాది పూజలో గ్రామోత్సవం నాలుగో తేదీన ఉదయం నాలుగు గంటలకు యంత్ర ప్రతిష్ట శుద్ధ ద్వజము శిఖర కళాశా వల్లి దేవత సేన సమేత సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని అదే రోజు సాయంత్రం కలిస హెూమము పూర్ణాహుతి మంగళహారతి ఉంటుందని చెప్పారు నాలుగో తేదీన అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నట్లు శ్రీకాంత్ రెడ్డి చెప్పారు.

## ఎమ్మెల్సీ గోవిందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గురు మోహన్



**బద్వేల్ జూలై 26 (ప్రజా జ్యోతి న్యూస్)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సింగసాని గురు మోహన్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గార్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువా కప్పి, గజమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురు మోహన్ గారు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించిన పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నా రాజకీయ ప్రయాణంలో ఎప్పుడూ నాకు మద్దతుగా ఉండి ప్రోత్సహించిన డీసీ గోవింద రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవికి నన్ను సిఫారసు చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు.

## ప్రభుత్వ గ్రంథాలయం ( లైబ్రరీరియన్) సొంత భవనం మంజూరు కొరకు.



**గోపవరం జూలై 26 (ప్రజా జ్యోతి న్యూస్)** గత ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ గ్రంథాలయం. బద్వేల్ గోపవరం ఉమ్మడి గ్రంథాలయం. పట్టణంలో ప్రవేట్ భవనంలో నిర్వహిస్తూ ఉన్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి గాని సొంత భవనం కొరకు ఇంతవరకు నోచుకోలేక పోయింది. ఇప్పటికైనా సొంత భవనం ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని ఉద్దేశంతో. స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ మహబూబ్ బాషా( బిగ్ బాస్) మరియు పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్ ఎం భాష. మరియు బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఎస్. ఏ . సత్తార్ . వీళ్ళందరూ కలిసి బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితిష్ రెడ్డి గారికి వినతి పత్రం ఇచ్చారు. అందుకు రితీష్ రెడ్డి గారు స్పందించి. గోపవరం మండలం ఎమ్మార్వో త్రిభువన్ రెడ్డి తో ఫోన్లో మాట్లాడడం జరిగింది సమస్యను వీలైనంత త్వరగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు


## చౌటుప్పల్ లో రోడ్డు ప్రమాదం ఇద్దరు డీఎస్పీల దుర్మరణం

**నల్గొండ :** చౌటుప్పల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ఇంటెలిజెన్స్ డీఎస్పీ చక్రధర్ రావు, మరో డీఎస్పీ శాంతా రావు దుర్మరణం పాలయ్యారు. తీవ్రంగా గాయపడ్డ మరో అధికారి ప్రసాద్ ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయన పరిస్థితి విషమంగా వుంది. మృతులు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్ ను డీ కొట్టి అవతల వైపు వైపుకు దూసుకువచ్చింది. ఎదురుగా వచ్చిన లారీ కారును కొట్టింది. ఘటనలో ఇద్దరు డీఎస్పీలు . స్పాట్ లో ప్రాణాలు విడిచారు. ఇద్దరు డీఎస్పీల మృతిపై హోంమంత్రి అనితగ్భ్రాంతి వ్యక్తం చేసారు. విధినిర్వహణలోని పోలీసులు మరణించడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు.

# సినీ నిర్మాత, హీరోను చెప్పుతో కొట్టిన నటి




బాలీవుడ్ నటుడు, నిర్మాత మాన్ సింగ్‌ను నటి రుచి గుజ్జర్ చెప్పుతో కొట్టింది. 'సో లాంగ్ వ్యాలీ' అనే హిందీ చిత్రాన్ని మాన్ సింగ్ దర్శత్వం వహించడంతో పాటు ఆయనే నిర్మాతగా ఉన్నారు. ఆపై ఇదే చిత్రంలో కీలక పాత్రలో నటించారు. జులై 25న చిత్ర యూనిట్‌తో కలిసి ముంబైలోని సినీపోలిస్ థియేటర్‌కు మాన్ సింగ్ వచ్చారు. ఆ సమయంలో నటి రుచి గుజ్జర్ ఆవేశంతో తనకు చెల్లించాల్సిన డబ్బు ఇవ్వాలంటూ చెప్పుతో కొట్టింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. నిర్మాత, నటుడు మాన్ సింగ్ తనకు రూ. 25 లక్షలు బాకీ ఉన్నాడని రుచి గుజ్జర్ పేర్కొంది. ఆ డబ్బు ఇవ్వాలంటూ అతనిపై చెప్పుతో దాడి చేసింది. ఈ క్రమంలో చెప్పు దాడి నుంచి తప్పించుకునేందుకు ఆయన ప్రయత్నం చేయగా.. ఆమెను నిలువరించేందుకు చిత్ర సహ నిర్మాత కరణ్ అడ్డుపడ్డాడు. ఆ చిత్ర నిర్మాతలు గాడిదలపై కూర్చున్నట్లు చిత్రీకరించబడిని కొన్ని ప్లకార్డులను ఆమె ప్రదర్శించింది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. చాలా కాలంగా తనకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వకుండా తనను ఇబ్బంది పెడుతున్నాడని మాన్ సింగ్‌పై పోలీసులకు రుచి గుజ్జర్ ఫిర్యాదు చేసింది. మ్యూజిక్ ఆల్బమ్‌లకు సంబంధించి తనకు రావాల్సిన రెమ్యునరేషన్ కోసం ఆమె ఇలా చేయాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. నటి రుచి గుజ్జర్ ప్రధానంగా మోడలింగ్, మ్యూజిక్ వీడియోల ద్వారా బాలీవుడ్‌లో గుర్తింపు పొందింది. కొన్ని ప్రైవేట్ వీడియో సాంగ్స్‌లో నటించిన ఆమెకు పాపులారిటీ వచ్చింది. 2023 మిస్ హర్యానాగా నిలిచిన ఈ బ్యూటీ ఈ ఏడాది మే నెలలో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సందడి చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోతో కూడిన నెక్లెస్ ధరించి అందరినీ ఆకర్షించే ప్రయత్నం చేసింది.




# రిలీజ్‌కి ముందే రికార్డులు క్రియేట్ చేస్తున్న కింగ్‌డమ్.. 24 గంటలు కాకముందే

రౌడీ హీరో విజయ్ దేవరకొండని వరుస ఫ్లాపులు పలకరిస్తున్నా కూడా ఆయన క్రేజ్ తగ్గడం లేదు. విజయ్ దేవరకొండ సినిమా రిలీజ్ అవుతుంది అంటే ఫ్యాన్స్ ఆ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. తాజాగా విజయ్ హీరోగా 'కింగ్‌డమ్' అనే చిత్రం రూపొందింది.. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించాడే. ఈ చిత్రం జూలై 31న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలని వేగవంతం చేసింది. ఇప్పటికే కింగ్‌డమ్ బాయ్స్ అంటూ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా కలిసి ఒక పాడ్ కాస్ట్‌ని విడుదల చేయగా, అది అందరిని అలరించింది. మరోవైపు నేడు తిరుపతిలో ట్రైలర్ లాంచ్ వేడుక ప్లాన్ చేశారు. ఇక ప్రీ రిలీజ్ వేడుకని హైదరాబాద్‌లో జూలై 28న నిర్వహించబోతున్నట్లు ప్రకటించింది. మేకర్స్ సినిమాపై మంచి హైప్ తెస్తున్నారు. జూలై 30న యుఎస్‌లో ప్రీమియర్ షోలు జరగనుండగా, బుకింగ్స్ ఓపెన్ చేసిన 24 గంటల్లోనే పదివేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఈ విషయాన్ని చిత్రబృందమే అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేసింది. కింగ్‌డమ్ క్రేజ్ చూసి ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. హిందీలో 'సామ్రాజ్య' అనే టైటిల్‌తో ఈ చిత్రం విడుదల కానుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు %యు/ఎ% సర్టిఫికెట్ ఇచ్చింది. మూవీ చూసిన బోర్డు సభ్యులు "సినిమా అదిరిపోయిందంటూ" ప్రశంసలు కురిపించారట. విజయ్ దేవరకొండ %–% గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ యాక్షన్ డ్రామా ఈ ఏడాది టాలీవుడ్‌లో మరో బ్లాక్‌బస్టర్‌గా నిలవబోతోందని అభిమానులు నమ్మకంగా ఎదురుచూస్తున్నారు. కాగా, విజయ్ గతంలో 'ఫ్యామిలీ మ్యాన్' తరహా పాత్రలు చేయగా, ఇప్పుడు కొంత గ్యాప్ తీసుకుని, మళ్లీ యాక్షన్ ఫుల్ అవతార్‌లో 'కింగ్‌డమ్' తో స్క్రీన్‌పై సందడి చేయబోతున్నాడు. 'మళ్ళీ రావా', 'జెర్సీ' లాంటి క్లాసిక్స్ రూపొందించిన గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను ఎవరు ఊహించని విధంగా యాక్షన్ ఎంటర్టైనర్ గా తీర్చిదిద్దారు.




# 'ఖైదీ 2' తర్వాత రజనీ సర్‌తో మరో సినిమా చేస్తాను : లోకేష్ కనగరాజ్

తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. 'కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. "కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు" అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.



# వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్‌గా మారిన మాళవిక

మాళవిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాళవిక మోహనన్ 7 ఆగస్టు 1992న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి యుకె మోహనన్ బాలీవుడ్ చిత్రాలకు ప్రసిద్ధ సినిమాటోగ్రాఫర్. తల్లి వీణా మోహనన్. ఆమె ప్రస్తుతం తన స్వస్థలమైన కేరళ బియ్యూర్‌లో తన కుటుంబంతో నివసిస్తుంది. మాళవిక మోహనన్ హీరోయిన్ గా రాణిస్తుంది. ఈ ముద్దుగుమ్మ 2013 సంవత్సరంలో "బట్టం బోలే" చిత్రంతో మలయాళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన పెట్టా చిత్రంలో నటించి తమిళ అభిమానుల దృష్టిని ఆకర్షించిన నటి మాళవిక మోహనన్. ఆ తర్వాత నటుడు విజయ్ సరసన లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో మాస్టర్ సినిమాలో నటించి అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకుంది. రీసెంట్ గా దర్శకుడు బి. రంజిత్ దర్శకత్వంలో విక్రమ్ నటించిన "తంగళన్"లో మాళవిక మోహనన్ కీలక పాత్ర పోషించింది. మాళవిక ఈ సినిమాలో డిఫరెంట్ క్యారెక్టర్ చేసి మెప్పించింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాతో ఈ అమ్మడు టాలీవుడ్ కు పరిచయం కానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ లో ఈ బ్యూటీ రాణిస్తుందేమో చూడాలి. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ ల మారింది. వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ అవతార్ లో సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలను వదిలింది. ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

# మిరాయ్ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది.. వైబ్ ఉంది బేబీ




హనుమాన్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత తేజ సజ్జ నటిస్తున్న మరో పాన్ ఇండియా చిత్రం 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్‌గా నటిస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 8 భాషల్లో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ని విడుదల చేశారు మేకర్స్. 'వైబ్ ఉంది బేబీ' అంటూ సాగే ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ అందించగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. తేజ సజ్జా అదిరిపోయే స్టెప్పులేసి ఆకట్టుకున్నాడు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com